


" కత్తి గట్టి సాగమంది కడ విజయం వరకు "
- కన్నెగంటి హనుమంతు


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్యక్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 22 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 06-12-2020 ) | పేజీలు : 10

/ janaswaramNEWS / 9642067900


# మీ అయ్య జాగీరా రాష్ట్రం....

★ రెచ్చగొడితే ఏం చేయాలో తెలుసు

★ తాటాకు చప్పుళ్లకు భయపడను

**- శ్రీ పవన్ కళ్యాణ్**



న్యూస్ ( జనస్వరం ) : తుపాను కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వచ్చాను... అధికారాన్ని అడ్డు పెట్టుకుని మమ్మల్ని ఆపగలిగితే ఆపండి అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. పంటలు నష్టపోయిన రైతులను పరామర్శిద్దామని వస్తే ఆపే ప్రయత్నం చేస్తున్నారు.. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న వైసీపీకి జనసేన అంటే ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. ఇది ఏమైనా మీ జాగీరా అంటూ నిలదీశారు. ఈ రాష్ట్రంలో ప్రతి గ్రామంపైనా వైసీపీకి ఎంత హక్కు ఉందో మాకూ అంతే హక్కు ఉందని... అధికారం ఉంది కదా అని పోలీసుల సాయంతో అడ్డుగోడలు కడదామని చూస్తే వాటిని బద్దలు కొట్టుకుని ముందుకు వెళ్తామని హెచ్చరించారు. నివర్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, రైతుల్ని పరామర్శిస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఉన్నారు. నాయుడుపేటలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతులు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ.. "పరామర్శకు వచ్చిన మమ్మల్ని ఆపితే ఆపండి చూద్దాం. ఓడిపోతే చాలా మంది బయటకు రారు.. ఆశయం ఉన్నవాడికి గెలుపు ఓటములతో పని లేదు. వైసీపీ నాయకులకు ఛాలెంజ్ చేస్తున్నా.. మీ అధికారాన్నిఅడ్డుపెట్టుకుని మమ్మల్ని ఆపండి చూద్దాం. ఈ ప్రాంతం మీ జాగీరా.. నేను వస్తే ఆపుతారా.. ఎంత మందిని ఆపుతారు? ఇక్కడికి వచ్చిన ఒక్క జనసైనికుడిని ఆపండి చూద్దాం. నేను రైతుల్ని పరామర్శించేందుకు వచ్చాను మీతో గొడవ పెట్టుకోవడానికి కాదు. సింహపురిలో పెరిగినవాడిని. ఎవ్వరికీ భయపడను. మేము వైసీపీ నాయకుల్ని రెచ్చగొట్టడం లేదు. మమ్మల్ని రెచ్చగొడితే మాత్రం చూస్తూ ఊరుకోం. రోడ్ల మీదకు రావడానికి కూడా వెనుకాడం. మీరు స్థాయి దాటి మాట్లాడినంత మాత్రాన భయపడను. పరామర్శకు వచ్చాం. మమ్మల్ని పరామర్శనీయండి. రెచ్చ గొడితే ఏం చేయాలో మాకు తెలుసు. వైసీపీ ప్రజా స్వామ్యబద్ధంగా మాట్లాడితే మేమూ ప్రజాస్వామ్య బద్ధంగానే మాట్లాడుతాం. నేను చూడడానికి మాత్రమే యాక్టర్ ని నా లోపల యాక్టర్ ఉండడు. పరాజయం పాలయి నప్పటికీ రైతులకోసంధైర్యంగా బయటకు వస్తున్నాం పోరాడుతున్నాం. వైసీపీ నాయకులు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. అధికారం శివుడి మెడలో సర్పం లాంటిది. శివుడి మెడలో ఉన్నంత వరకే దానికి విలువ. రోడ్డు మీదకు వస్తే దాని పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు. అధికారం లేని రోజున వైసీపీ నాయకుల పరిస్థితి కూడా ఏంటో చూసుకోండి. భవిష్యత్తు ఆలోచించుకోండి. మా పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇలాంటి తాటాకుచప్పుళ్లకు పవన్ కల్యాణ్ భయపడడు. అధికారం కోసం అర్రులు చాచే వ్యక్తిని కాదు నేను. అన్యాయం జరిగితే బాధ్యతగా నిలబడతా. పోలీస్ కానిస్టేబుల్ కొడుకుని. పోలీస్ శాఖ అంటే అపారమైన గౌరవం ఉన్నవాడిని. ప్రభుత్వం మాట విని మా పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులుపెడితే దృష్టిలో పెట్టుకుంటా. అధికార వర్గానికి ( వివరాలు 5 లో )

## ప్రమాదంలో కాలు కోల్పోయిన జనసైనికుడికి రూ.50,000 ఆర్థిక సహాయం మరియు కృత్రిమ కాలు అందిస్తున్న జనసేన నాయకులు డా. బొడ్డేపల్లి రఘు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం భీమిలి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ జనసైనికుడు గగన్ ప్రమాదవశాత్తూ కాలు కోల్పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఉత్తరాంధ్ర పార్లమెంట్ సంయుక్త కమీటీ మెంబర్ సురక్ష హాస్పిటల్ ఎండీ డా.బొడ్డేపల్లి రఘు గారు విశాఖలోని Q1 హాస్పిటల్లో ఉన్న గగన్ ను పరామర్శించారు. గగన్ కు రూ. 50,000 ఆర్థిక సహాయం మరియు కృత్రిమ కాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తమ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బొడ్డేపల్లి రఘు గారు మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కల్యాణ్ గారి అడుగుజాడల్లో నడుస్తున్నాని, ఆయన సిద్దాంతాల్లో నడుస్తూ నా శక్తి మేరకు సహాయం చేస్తున్నాని అన్నారు. అలాగే గగన్ కు జనసేన నాయకులు శ్రీ నాయుడు ( తగరవలస) గారు రూ.10,000 వేలు, శ్రీ శాకరి శ్రీనివాస్ గారు రూ. 5000 వేలు, బీవీ కృష్ణయ్య రూ. 2000 వేలు, శ్రీ పిల్లా శ్రీనివాస్ గారు రూ. 1000 ఇంకా తదితరులు ఆర్థిక సహాయం వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయడం జరిగింది.

## మొదటి రోజు "మన జనసేన – మన కుటుంబం" కార్యక్రమంను ప్రారంభించిన భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల



భీమిలి ( జనస్వరం ) : ఈరోజు "మన జనసేన – మన కుటుంబం" కార్యక్రమం మొదటిరోజు 7వ వార్డ్ పరిధి వాంబే కొలనిలో జనసేన పార్టీ భీమిలి ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల గారు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా స్థానిక కుటుంబాలను, చిరు వ్యాపారులను కలుసుకోవడం జరిగింది. వారికి జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను వివరించారు. జనసేన పార్టీ తరుపున తోడుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. భీమిలి నియోజకవర్గంలో ఉన్న ప్రతీ కుటుంబానికి జనసేన పార్టీ స్థాపనకు గల కారణాలు, సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు తెలిపి స్థానిక నాయకత్వాన్ని ప్రజలకు పరిచయం చేసి వాళ్ళని బలపరిచే కార్యక్రమమే "మన జనసేన- మన కుటుంబం". ఇందులో భాగంగా డా. సందీప్ పంచకర్ల గారు మరియు భీమిలి నియోజకవర్గ నాయకులు ప్రతీ వార్డు, మండలాల్లో కార్యకర్తల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు వారికి వివరిస్తారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని సీయం చేయాలన్న లక్ష్యంగా పని చేయాలని సందీప్ గారు కోరారు.

## అత్యాచారానికి గురైన 5 ఏళ్ల బాలికను పరామర్శించిన జనసేన వీర మహిళలు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : కాకినాడ నందు దండోరా వీధిలో 5 సంవత్సరాల బాలికపై ఒక యువకుడు అత్యాచారం చేసిన వార్తను వెలుగుచూడడం మనసును చాలా చలింపచేసే ఘటన. ఆ పాప ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిసి పాపని జనసేన వీరమహిళలు పరామర్శించారు. అలాగే కుటుంబ సభ్యులకి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. బాధిత బాలికకి న్యాయం జరగాలని, నిందుతున్ని వెంటనే అరెస్ట్ చేసి, కఠిన శిక్షలు వెయ్యాలని జనసేనపార్టీ తరుపున వీర మహిళలంతా డిమాండ్ చెయ్యడం జరిగింది. జనసేన వీర మహిళ కృష్ణవేణి సుంకర గారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అమ్మాయిలకు రక్షణ కరువయ్యిందని వీర అన్నారు. రాష్ట్రానికి ఒక మహిళా హోమ్ మంత్రి ఉండి కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం అవ్వడం వారి నిర్లక్ష్య పరిపాలన తెలియజేస్తోంది. దిశా చట్టం పేరు చెప్పి పబ్లిసిటీ చేసుకున్నారే తప్ప, అమ్మాయిలకు రక్షణ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వెంటనే నిందితుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకర కృష్ణవేణి గారు, కొప్పుల నాగమానసగారు, చిక్కం సుధగారు, పిడకా వెంకటలక్ష్మిగారు, యనమండ్ర లీలగారు, డి.శిరీష గారు, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

భూమి, పృథ్వి, ధరణి...చాలా పేర్లు. మనకు కనిపించే సూర్య మండలంలోఉన్న తొమ్మిది గ్రహాలలో జీవకోటి మనుగడకు అనుకూలమైన ఒకేఒక్క గ్రహం. ఇక్కడ మనం అనే పదం ఉపయోగించడం జరిగింది. ఆ "మనం" అనే పదమే సమస్యకు మొదట బీజం. భూమి మానవ కేంద్రీకృతం అనే భావనలో మానవుడు బతుకుతున్నాడు. కానీ భూమి మీద ఉన్న సకల జీవకోటిలో మనుషులు కేవలం 0.01%, కానీ మానవుడు భూమికి, ప్రకృతికీ చేసే హాని అన్ని జీవ రాశులతో పోల్చితే 98% అని ఒక ప్రముఖ శాస్త్రవేత్త చెప్పడం జరిగింది.


" ప్రకృతిని కనుగొనడం ద్వారా, మీరు మిమ్మల్ని కనుగొంటారు. " - మాగ్జిమ్ లగాకే.

చాలా అందంగా రాసిన వాక్యం. ప్రకృతి మన చుట్టూ ఉన్న మొత్తం భౌతిక ప్రపంచం. విస్తృత కోణంలో ఉంది. ఇందులో వాతావరణం, పర్యావరణ వ్యవస్థ, వృక్షజాలం, జంతుజాలం మరియు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చి అబ్బుర పరిచే ప్రకృతి దృశ్యాలు ఉన్నాయి. ప్రకృతి మన చుట్టూ ఉన్న అందమైన వాతావరణం, జీవరాశికి తల్లి. మనల్ని పోషిస్తుంది, మనకు మనుగడ కోసం అన్ని అవసరాలను అందిస్తుంది. మనం తినే ఆహారం, మనం పీల్చే గాలి, మనం ధరించే బట్టలు, మనం నివసించే ఇల్లు అన్నీ ప్రకృతి బహుమతి. దానికి మనం కృతజ్ఞతతో ఉండాలి.

ఇక మన దేశానికి వస్తే, సనాతన ధర్మం ప్రపంచ వ్యాప్తి చెందినప్పుడు, ప్రకృతిని, సకల జీవకోటిని ధర్మంలో మమేకం చేశారు. అగ్నికి ఒక దేవత మూర్తిని, మట్టికి, గాలికి, నీరుకి అన్ని భూతాలను దేవుడిలా కొలిచేవారు. పంటలు నాశనం చేసే ఎలుకలను చంపే పాములను నాగరాజులుగా కొలిచారు. గ్రద్దలను గరుత్మంతుడులా, శరీరానికి ఉపయోగ పడే వేపని అమ్మవారిగా, ప్రతీ జీవిలోనూ దైవత్వము ఉందని చెప్పారు. "వృక్షో రక్షతి రక్షితః" అని నొక్కి వక్కాణించారు. "వసుధైక కుటుంబకం" అని పలికారు. వసుధైక అంటే సకల ప్రాణకోటి. ఇప్పుడు మనం కులాలు, మతాలు అని కొట్టుకు చస్తున్నాము కానీ అప్పట్లో గోవులే ఆస్తి, ఆలయాలకు వెళ్తే మనకి అడిగే "గోత్రం" అనే పదంలో గో అంటే గోవు అని, పూర్వీకులు సంపాదించిన పశు సంపద ప్రకారం ఈ గోత్రం వచ్చింది. కానీ తరాలు గడిచే కొద్దీ మనిషి లక్ష్మీలో తప్ప మిగితా దేవుళ్ళను మర్చిపోతూ వస్తున్నాడు..

ప్రకృతి ప్రపంచంలోనే అత్యంత అందమైన విషయం. ప్రకృతికి మన ప్రయోజనాల కోసం సృష్టించిన చాలా విషయాలు ఉన్నాయి. "మదర్ నేచర్" అని పిలుస్తాము, ఎందుకంటే ఇది మన మనుగడకు, మన రోజువారీ వినియోగానికి ఉపయోగపడే అనేక విషయాలను నిస్వార్థంగా ఇస్తుంది. దానికి బదులుగా, కొంత గౌరవం, ఇంకొంచెం రక్షణ కాకుండా వేరే ఏమీ ఆశించదు. కొండలు, లోయలు, పర్వతాలు, పచ్చదనం, నదులు వంటి ప్రకృతిలో చూడటానికి చాలా అందమైన విషయాలు ఉన్నాయి. ప్రకృతికి, పంచభూతాలు శక్తి స్వరూపాలు. ఎంత శాంతిగా, సున్నితంగా ఉండగలవో అంత ప్రళయము కూడా సృష్టించగలవు. సూర్యాస్తమయం ఉంది, సూర్యోదయం ఉంది, అకస్మాత్తుగా మేఘావృతమవుతుంది. వర్షం పడుతుంది, కొన్నిసార్లు వేడి కొన్నిసార్లు చల్లగా ఉంటుంది. ఆకాశం దాని రంగులను మారుస్తూ ఉంటుంది, యుద్ధం జరిగినట్టు ఎర్రటి తెర కప్పుతుంది. కొన్ని సార్లు కారు మేఘాలతో ప్రళయం ముంచుకొస్తున్నట్టు అనిపిస్తుంది.

# ప్రకృతి – మానవాళి – ఆవశ్యకత



నిరాశతో బాధపడుతున్న చాలా మంది రోగులు లేదా మరే ఇతర తీవ్రమైన వ్యాధులు వారు ప్రకృతిలో ఉన్నప్పుడు కోలుకుంటారు. ప్రకృతిలో ఒక రకమైన positive energy(సానుకూల శక్తి) ఉంటుంది. ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణంలో ప్రకృతి సౌందర్యాన్ని పొందుతారు. అందువల్ల ప్రకృతి మన భౌతిక అవసరాలకు మాత్రమే కాకుండా, మన మనశ్శాంతికి, మనకు అంతిమ ఆనందం మరియు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రకృతి సౌందర్యాన్ని నాశనం చేయకూడదు. దానిని పరిరక్షించడానికి కృషి చేయాలి. ప్రకృతిలో ఉన్న అనేక చెట్లు మానవులకు వివిధ మార్గాల్లో మరియు అనేక ప్రయోజనాల కోసం రోజువారీ ఉపయోగాలు, ఔషధ ప్రయోజనాల కోసం సహాయపడతాయి. మానవ జీవితాన్ని వివిధ మార్గాల్లో సహాయం చేయడానికి, పోషించడానికి ప్రకృతికి శక్తి ఉంది.

ప్రకృతి గురించి ఒక గొప్ప రచయిత, హేతువాది ఎమెర్సన్ ఒక నైరూప్య సమస్యను పరిష్కరించడానికి ఈ విధంగా చెప్పాడు: "ప్రకృతి సౌందర్యాన్ని మానవులు పూర్తిగా అంగీకరించరు. ప్రపంచం యొక్క ఆధిపత్య పోకడ వలన ప్రజలు పరధ్యానంలో ఉన్నారు. అయితే ప్రకృతి నిస్వార్థంగా ఇస్తుంది కాని మానవులు పరస్పరం విఫలమవుతారు. ప్రకృతి వస్తువు, అందం, భాష, క్రమశిక్షణ, ఆదర్శవాదం, ఆత్మ మరియు అవకాశాలు అనే ఎనిమిది విభాగాలను కలిగి ఉంటుంది. ప్రతి విభాగం మానవులు మరియు ప్రకృతి మధ్య సంబంధంపై భిన్న దృక్పథాన్ని అవలంబిస్తుంది. మనం సహజంగా ప్రకృతిలో సంపూర్ణతను అనుభవించాలంటే, సమాజం మనపై విధించిన మనకు తెలియని కొన్ని షరతుల నుండి మనం వేరుగా ఉండాలి"అని ఎమెర్సన్ వ్యాసంలో వివరించాడు. ఏకాంతం అనేది ప్రకృతి ప్రపంచంలో మనం పూర్తిగా నిమగ్నమయ్యే ఏకైక యంత్రాంగం అని ఎమెర్సన్ నమ్మాడు. "ఏకాంతంలోకి వెళ్ళడానికి, మనిషి తన గది నుండి సమాజం నుండి విరమించుకోవాలి. మనిషి ఒంటరిగా ఉంటే, అతను నక్షత్రాలను చూస్తాడు. ఒక వ్యక్తి నిజమైన ఏకాంతాన్ని అనుభవించినప్పుడు, అది అతన్ని లీనం చేసుకుంటుంది. సమాజం మనలో ఉన్న సంపూర్ణతను నాశనం చేస్తుంది. అయితే "ప్రకృతి, మనిషి చేసిన పరిచర్యల్లో, పదార్థం మాత్రమే కాదు, ప్రక్రియ మరియు ఫలితం కూడా. ప్రకృతి మనిషి అన్ని భాగాలు ఒకరికోసం ఒకరు నిరంతరం పనిచేయాలి. గాలి విత్తనాన్ని విత్తుతుంది; సూర్యుడు సముద్రాన్ని ఆవిరి చేస్తాడు; గాలి ఆవిరిని పొలంలోకి వీస్తుంది; దీనిపై వర్షాన్ని ఘనీభవిస్తుంది; వర్షం మొక్కకు ఆహారం ఇస్తుంది; మొక్క జంతువుకు ఆహారం ఇస్తుంది; స్వచ్ఛందంగా మనిషి యొక్క అంతులేని ప్రసరణ కోసం ప్రకృతి పరితపిస్తుంది. భూమిని కాపాడటం అవసరం అని చెప్పడం ఒక సాధారణ విషయం. దురాశ మరియు స్వార్థంతో నడిచే మానవుల కార్యకలాపాలన్నీ భూమికి అపారమైన నష్టాన్ని కలిగించాయి. ఇది మరమ్మత్తులు చేసే సమయం దాటేసింది. ఇక కొత్తగా ఎలాంటి వినాశనం జరగకుండా మాత్రమే మనిషి చెయ్యగల ఒకేఒక్క పని.

ప్రకృతి అనగానే మనకి గుర్తొచ్చేది అందమైన పచ్చని చెట్లు, కొండ కోనలు, కానీ ఇంకొక పదం కూడా గుర్తొస్తుంది, అదే వికృతి.. ప్రకృతిని వికృతి చేసే పనిలో మానవుడు తల మునకలై ఉన్నాడు. దానిలో భాగంగా పుట్టుకొచ్చిందే "Global Warming", అనగా భూతాపం పెరిగిపోవడం. ఇప్పుడు మనుషులు ఎదురీదుతున్న చాలా అంశాలకు మూల కారణం ఇదే..!!! భూకంపం అయినా,వరదలు అయినా,సునామీలు అయినా.. చివరికి రైతు పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నా కూడా ఇదే పరోక్షంగా కారణం, వర్షాలు సమయానికి కురవడం లేదు కాబట్టి! అభివృద్ధి అనే పదానికి కొత్త అర్థం జోడించి ప్రకృతిని నాశనం చెయ్యడమే అభివృద్ధి అన్నట్టు ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయి.ఈ కార్యకలాపాల వల్ల దాదాపు అన్ని సహజ వనరులు ఇప్పుడు కలుషితమవుతున్నాయి. ఈ వనరులన్నీ ముప్పులో ఉన్నప్పుడు, సహజంగానే అన్ని జీవుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి. అందువల్ల మనం భూమిని కాపాడుకోవాలి. మిగతా సమస్యలన్నీ ద్వితీయమైనవి, భూమిని రక్షించడమే ప్రధాన ఆందోళన, సమస్య. భూమి ఎప్పుడూ ఉంటుంది, ఇంకా చాలా తరాలు రానున్నాయి. ఇతర సమస్యలు స్వయంచాలకంగా పోతాయి. జీవనం కొనసాగించగల ఏకైక గ్రహం భూమి. మనకు ఇంకొక భూమి లేదు. ప్రభుత్వాలు ఇప్పుడు కఠినమైన చర్యలు తీసుకోకపోతే, మన భవిష్యత్ తరాలు శాశ్వతంగా అభివృద్ధి చెందే అవకాశాన్ని కోల్పోతాము. ప్రతి ఒక్కరూ ఒకే కారణాల కోసం కలిసి రావాలి, ఎందుకంటే మనం మొదట ఈ గ్రహం యొక్క నివాసితులం, తరువాతే మరేదైనా.

ఒక వైపు ప్రతీ ఏటా ప్రకృతి వైపరీత్యాలకు కొన్ని వేల కోట్లు బడ్జెట్లో పక్కన పెడతారు.మరో వైపు తీరాన్ని కంటికి రెప్పలా ఒక సైనికుడిలా కాపాడే మడ అడవులను నరుకుతారు.మనుషులు నివాస ప్రాంతాలలో విష వాయువులు చిమ్మే పరిశ్రమలకు అనుమతులు ఇస్తారు,ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే డబ్బుతో కప్పి పుచ్చుతారు. ఇవే తిన్నగా NGT ట్రిబ్యునల్ ప్రాతిపదికన చేసి వనరులకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తే ఆ వేల కోట్లు వేరే దేనికైనా ఉపయోగపడతాయి. ప్రభుత్వాల వెసులుబాటు కోసం పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా ఒక రాజకీయ శాఖ అయిపోయింది.ఈరోజు ఎలాంటి పరిశ్రమలకు అనుమతులు లేని అటవీ ప్రాంతం రేపటికి పూర్తి అనుమతులతో పనులు ప్రారంభిస్తుంది. ప్రభుత్వాలు,స్వయంగా మనుషులు ఎవరికీ వారు అంటనట్టు ముట్టనట్టు ఉంటే ఇక భవిష్యత్తు తరలని అంధకారంలోకి నెట్టిన అపవాదు మనం తీసుకోవలసి వస్తుంది..

సాధారణంగా ఉప్పునీటిలో ఏ మొక్కలు జీవించలేవని మనం అనుకొంటాం. కాని ఉప్పు నీటిని తట్టుకునే వృక్షాలు కూడా చాలా ఉన్నాయి. ఈ మొక్కల్లో చాలా వాటికి ఔషధ గుణాలున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. మడ అడవులు సముద్రం నుంచి ఎదురయ్యే పెనుగాలులు, తుపానులు, ఆటుపోట్లు, సునామీ వంటి ప్రమాదాల నుంచి కాపాడుతూ ఒక సహజ రక్షణ కవచంలా ఉంటున్నాయి. నానాటికి తరిగిపోతున్న జీవవైవిధ్యాన్ని ఇవి సంరక్షిస్తున్నాయి. ఎంతో వైవిధ్యభరితమైన జీవరాశులకు ఇవి ఆటపట్టుగా ఉన్నాయి. వలసపక్షులు గూళ్ళు కట్టుకునేందుకు, సముద్రజీవుల సంతానోత్పత్తికి ఈ అడవులు అనువుగా ఉంటాయి. నీటిలోని మాలిన్యాలను, హాని కలిగించే భారలోహాలను శోషించుకుని నీటిని శుద్ధి చేస్తాయి. అలాగే గాలిలోని కాలుష్యాలను శోషించుకుని గాలిని కూడా శుద్ధి చేస్తున్నాయి.

ప్రకృతి ఎందరినో గేయ రచయితలను, చిత్రకారులను చేసింది, మరెందరినో గొప్ప ప్రపంచ ప్రసిద్ధి చెందిన కవులను చేసింది. అందులో ఒకరు రవీంద్రనాథ్ ఠాగూర్. ఆయన మాటల్లో " రేకుని తుంచి, పువ్వు యొక్క అందాన్ని ఎప్పటికీ ఆశ్వాదించలేరు ."

By
నిర్వాణ వాసుదేవ్
ట్విట్టర్ ఐడి : @nirvana_vasudev

# సోమశిల నిర్వహణ పై ప్రభుత్వం దర్యాప్తు జరపాలి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నేడు నెల్లూరు పెన్నా బ్యారేజీ ప్రాంతాన్ని సందర్శించి నదిలో వరద తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పెన్నా తీవ్ర వరద, నెల్లూరు నగరం నీట మునక నివర్ తుఫాన్ కారణంగా ఏర్పడింది కాదని సోమశిల రిజర్వాయర్ నిర్వహణా లోపం, నీటి వనరుల నిర్వహణ లోపం కారణంగా ఏర్పడిన కృత్రిమ వరదని పేర్కొన్నారు. ఈ అంశంలో జలవనరుల శాఖ తీరు, వైఫల్యం సవివరంగా ఆధారాలతో సహా తెల్పుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. రెండు నెలల క్రితం సెప్టెంబర్ 19 న ఒక్కసారిగా 2 లక్షల క్యూసెక్కులు వదిలి నెల్లూరు నగరం నీట మునిగిన సమయంలో దానికి గల కారణాలను అన్వేషించి సెప్టెంబర్ 22 వ తేదీన సోమశిల నిర్వహణ లోపం పై జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు గారికి ఫిర్యాదు చేసినట్లు గుర్తుచేశారు. 65 టీఎంసీల నీరు చేరాక సోమశిలలో వాటర్ కుషన్ లెవల్ మైంటైన్ చేస్తూ ఇన్ ఫ్లో ఫోర్ క్యాస్ట్ చేస్తూ దిగువ ప్రాంతానికి అవుట్ ఫ్లో వదలాలని కానీ అక్కడి అధికారులు డ్యామ్ పూర్తి సామర్థ్యం 78 టీఎంసీలు చేరే వరకు నిద్రపోయారని, ఒక్కసారిగా భారీ వరద వదిలిన విషయాన్ని తెలిపారు. ఆ సమయంలో మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆ తతంగాన్ని డ్రోన్ వీడియోలు తీసిన తీరుని తాము విమర్శించిన విధానాన్ని గుర్తు చేసారు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో జిల్లాలో మరియు సోమశిల క్యాచ్ మెంట్ ప్రాంతంలో వర్షాలు పడతాయని, తుఫాన్లు కూడా వస్తుంటాయని కాబట్టి వాటర్ కుషన్ లెవల్ పరిశీలిస్తూ నీటి నిర్వహణ చేయాలని ఆనాడు కలెక్టర్ ఎదుట తెలిపిన విషయాన్ని గుర్తు చేసారు. రెండు నెలల క్రిందటే తాము హెచ్చరించినా కూడా సోమశిలలో 75 టీఎంసీల మేర నీటిని ఉంచాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఇప్పుడదే కదా ఇంత వరదకు కారణం అయ్యిందని దుయ్యబట్టారు. ఎప్పుడో 1946 లో రంగనాథస్వామి గుడిలోకి వచ్చిన వరద సోమశిల నిర్మాణం తర్వాత ఎప్పుడూ గుడిలోకి రాలేదని, కానీ ఇప్పుడు వీరి నిర్వహణ లోపం కారణంగా వచ్చిందని, ఇది నెల్లూరు నగరానికి అరిష్టం అని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఎప్పుడు వర్షాలు వస్తాయి, తుఫాన్లు వస్తాయని నెలల క్రిందటే వీరికి తెలుపుతారని అయినా కానీ 75 టీఎంసీలు ఉంచి ఇప్పుడు ఒక్కసారిగా 8 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగానే చేతులెత్తేసి అన్ని గేట్లు ఎత్తేసి తీవ్ర ముంపుకి కారణం అయ్యారని దుయ్యబట్టారు. అందుకే ఇది ప్రకృతి వైపరీత్యం కాదని నీటి పారుదల శాఖ వారి వైపరీత్యం అని దుయ్యబట్టారు. దీనిపై ప్రభుత్వం అత్యున్నత కమిటీ వేసి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,హేమంత్, కుక్కా ప్రభాకర్, కస్తూరయ్య, సురేష్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్తల మీద వైసీపీ పార్టీ వాళ్ళు దాడి చేస్తే సహించేది లేదు : మాకినీడీ శేషుకుమారి



పిఠాపురం ( జనస్వరం ) : పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాకినీడీ శేషుకుమారి మాట్లాడుతూ గోకివాడ గ్రామంలో జనసేన కార్యకర్త పవన్ ను వైస్సార్సీపీ పార్టీకి చెందిన అదే గ్రామ నాయకులు కొందరు బెదిరించడం నా దృష్టికి వచ్చింది. మన జనసేన కార్యకర్తల జోలికి వస్తే ఏ పార్టీ నాయకుడి నైనా చొక్కా పట్టుకుని నిలదీసే ధైర్యం నాకుంది. వారిలో కొంత మంది డాక్టర్ గారు కూడా మాకు తెలుసు అంటున్నారట. డాక్టర్ గారు డా. మాకినీడి వీర ప్రసాద్ గారు మల్లాం లో వైద్య వృత్తి ప్రారంభించి నప్పటినుండీ ప్రజలకు సాయం చేస్తున్నారు. ఇప్పుడు కూడా పార్టీలకతీతంగా ఎవరికి ఎప్పుడు ఎక్కడ ఏ అవసరమైనా వైద్యసలహ సహాయములు చేస్తూనే వున్నారు. అది ఆయన ప్రవృత్తి. నా పార్టీ కార్యకర్తలను సంరక్షించుకోవడానికి ఎటువంటి చర్యలకైనా నేనుంటాను అని భరోసా కల్పిస్తూ, అటువంటిది ఏమైనా ఎప్పుడైన జరిగితే నేను ముందుంటానని అని మీకు మరొక్కసారి తెలియ చేస్తున్నాను. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి కార్యకర్త లంటే ఎంత అభిమానమో, జనసైనికులంటే ఎంత ప్రాణమో ఆయన ప్రతినిధిలుగా నాకు తెలుసు. నా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం కష్ట పడిన ప్రతీ కార్యకర్త ను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. వారికి ఎటువంటి ఆపద వచ్చిన ముందు ఉంటానని మీ అందరికీ మరోసారి తెలియజేస్తున్నాను అని అన్నారు.

# గాయపడిన బాధితులను ప్రభుత్వమే వెంటనే ఆదుకోవాలి : జనసేన నాయకులు పీలా రామకృష్ణ



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖలోని మల్కాపురం హెచ్ పి సి ఎల్ లో గోడకూలి ఒకరు దుర్మరణం చెందారు. ముగ్గురికి స్వల్ప గాయాలు అవడం వలన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన లిఫ్ట్ పంప్ హౌస్ వద్ద ఘటన జరిగింది. ఈ గోడ నాలుగు నెలల క్రితం నిర్మించింది. ఒక్కసారిగా పడిపోవడంతో రమేష్ కుమార్ బిహార్ కు చెందినవారు చనిపోవడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం గానీ, కంపెనీ యాజమాన్యాలు సరిఅయిన భద్రతా ప్రమాణాలు పాటించక పోతే ఇలాంటివి పునరావృతం అవుతూనే వుంటాయి అని అక్కడ వచ్చిన జనసేన పశ్చిమ నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ పీలా రామకృష్ణ గారు మాట్లాడారు. అదే విధముగా 40వ వార్డ్ జనసేన అభ్యర్థి శ్రీ కంటంరెడ్డీ శివ శంకర్ గారు, 62 వార్డ్ BJP అభ్యర్థి ప్రకాష్ ములకలపల్లి కూడా మాట్లాడుతూ HPCL భద్రతా లోపాలు వల్లే ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. ఇక్కడ HPCL గేట్ ముందు బాధితులకు అండగా నాయకులు మరియు జన సైనికులు శ్రీకాంత్, వెంకటేష్, కిశోర్ తదితరులు ఈ ఘటనను ఖండిస్తూ నినాదాలు చేశారు.

# రైతులకు పంట నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి : ఆళ్ళగడ్డ జనసేన పార్టీ డిమాండ్



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా రుద్రవరం మండలంలో ముత్తలూరు నరసాపురం, ఆలమూరు, తిప్పారెడ్డిపల్లె గ్రామాల్లో నివర్ తుఫాన్ కారణంగా వరి, అరటి, మొక్కజొన్న, మినుము, పత్తి పంటలు నష్టపోయిన రైతులను కలుస్తూ పంట నష్టాన్ని పరిశీలించిన ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య. ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతుకు ఒక ఎకరాకు 20 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, అలాగే రైతుల ఎకరం పొలంకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆంజనేయులు, పసుల నరేంద్రయాదవ్, రాజారామ్ రమేష్, చంద్ర, కర్ణ, శివ, నరసింహ, నందు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# నివర్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన దామరమడుగు జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : నివర్ తుఫాన్ కారణంగా బుచ్చిరెడ్డిపాలెం దామరమడుగు గ్రామంలోని గుంటకట్ట నందు నివాస గృహలోకి వరదనీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు స్థానిక జనసేనపార్టీ నాయకులు sk. ఇబ్రహీం, sk. గౌస్ భాషా మరియు జనసైనికుల ఆధ్వర్యంలో బియ్యం మరియు కూరగాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల జనసేనపార్టీ కమిటీ సభ్యులు పసుపులేటి సురేష్‌గారు, ch. సునీల్‌గారు మాట్లాడుతూ పెన్నా నదికి వచ్చిన వరద ప్రకృతి సహజంగా వచ్చినది కాదు, ఇది సోమశిల నిర్వహణ, ఇరిగేషన్ వారి తప్పిదం కారణంగానే వరద వచ్చిందని ఆరోపించారు. పరివాహక ప్రాంతాల్లోని కొన్ని వందల ఎకరాల్లోని పంటలు నీటమునిగాయి, న్యాయం చేయాలని కోరడం జరిగింది.

# జనసేన నాయకుడు పల్నాటి సాగర్ జన్మదినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దెందులూరు ( జనస్వరం ) : దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకుడు పల్నాటి సాగర్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. వెంపాడు విలేజ్ కోఆర్డినేటర్ బెజవాడ లక్ష్మణ్ మరియు వెంపాడు – కొక్కిరపాడు జన సైనికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు కోటగిరి వెంకట సుధాకర్ , జనసేన వీరమహిళ మెంటే సౌజన్య గారు, దుర్గ వేమిరెడ్డి ( విలేజ్ కోఆర్డినేటర్, గండి చెరువు గట్టు ), రాజేశ్ ( విలేజ్ కోఆర్డినేటర్, సత్యవోలు) మరియు దెందులూరు నియోజకవర్గం జనసైనికులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇంటి స్థలం అర్హుల జాబితాలో అవకతవకలు : నర్సీపట్నం ఇంచార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర



విశాఖపట్నం ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్నటువంటి నాలుగు మండలాల్లో కూడా ఇంటి స్థలం ఎంపిక జాబితాలో అవకతవకలు జరిగాయయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర ఆరోపించారు. వాలంటీర్స్ ద్వారా అప్లికేషన్స్ అయితే తీసుకున్నారు. కానీ, సచివాలయంలో వచ్చిన ధరఖాస్తులను వైసీపీ పార్టీ అధికార నాయకులు తమకు అనూకూలమైన వారివే పై అధికారులకు పంపిస్తున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఏ సచివాలయంలో కూడా ప్రదర్శించిన పాపాన పోలేదు. అక్కడ సచివాలయ అధికారులను అడిగితే సంబంధిత విఆర్ఓ ని అడగండి అని వీఆర్వో ని అడిగితే కొన్ని మార్పులు చేర్పులు ఉన్నాయండి. త్వరలోనే ఇస్తామని చెప్తున్నారు, కానీ ఇప్పటికీ పూర్తి స్థాయి జాబితా చూపించడం లేదు. వీటిపై సంబంధిత నాలుగు మండలాలు ఎమ్మార్వో అడిగితే ఆయా గ్రామాలకు సంబంధించి నటువంటి వి ఆర్ వో ల వద్ద లిస్టు ఉందండి సరి చూసుకోండి అని చెప్తున్నారు. ఏ ఒక్క అధికారి సమాధానం చెప్పలేని పరిస్థితి. సరే అని పేద ప్రజలు వైసీపీ అధికారంలో ఉంది కదా స్థానిక నాయకులు ఇంటి వద్దకు వెళితే నేను పేద వాడిని బాబు నాకు ఇంటి స్థలం ఇప్పించండి అని వేడుకుంటే నువ్వు ఎంత ఇచ్చుకోగలవు ? అని పేదవాడిని అడుగుతున్న పరిస్థితి!! ఈ సమస్యపై ప్రతి గ్రామంలో కూడా పేదవారు జనసేన దృష్టికి తీసుకు వస్తే పేదవాడి ఇంటి స్థలం పై ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు ప్రకటనలు చూస్తే కులం చూడం మతం చూడం ప్రాంతం చూడం పార్టీ చూడం అని చెబుతున్నారు. కానీ క్రింది స్థాయిలో చూస్తే కేవలం వైసీపీ సానుభూతిపరులు అది కూడా గట్టిగా ఒత్తిడి చేసే వారి వైసిపి పెద్దల తాలూకా మనుషులకే పేదల ఇంటి స్థలాల జాబితాలో పేరు ఉంటుందని పేదవాడికి అర్హత ఉన్నా సరే అప్లికేషన్ పెట్టినా సరే మాకు మంజూరు చేయలేదు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని నిజమైన అర్హత కలిగిన రాజకీయాలకు తావులేకుండా అవినీతి ఆరోపణలు లేకుండా ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చే ప్రయత్నం చేయాలని లేనిపక్షంలో జనసేన మరియు బిజెపి పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అర్హుల జాబితా ప్రతి గ్రామ సచివాలయంలో ప్రదర్శించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు voodi చక్రవర్తి, నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం పట్టణం ప్రధాన కార్యదర్శి కొప్పాక కళ్యాణ్, నర్సీపట్నం గ్రామీణ నాయకులు ఎర్ర ఈశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించండి : టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్



శ్రీకాకుళం ( జనస్వరం ) : సంతబొమ్మాళి మండలం ఉమ్మిలాడ, మూలపేట, వెంకటాపురం గ్రామాలలో పలు సమస్యలపై జనసేన టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ గారు సంతబొమ్మాళి ఎంపీడీఓ విశ్వేశ్వరరావు గారిని, ఉమిలాడ పంచాయితీ సెక్రెటరీ కర్రి గోవిందరావు గారిని స్థానిక ఎంపీడీఓ ఆఫీసులో కలిసి సమస్యలు వివరించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంపీడీఓ గారు ఉమిలాడ పంచాయితీ సెక్రటరీ గారిని ఆ గ్రామ సమస్యల్ని 48 గంటల్లో తాత్కాలిక పరిష్కారం చూపి శాశ్వత పరిష్కారం జరిగేలా ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముడిదాన రాంప్రసాద్, కొత్తూరు హరి, మూలపేట జనసైనికులు సురపతి సత్యం, మూగి శివ, దిలీప్ మరియు మూలపేట, వెంకటాపురం జనసైనికులు పాల్గొన్నారు.

## JSP Revolution Team జనసైనికులు ఇచ్చిన ఆర్థిక సహాకారంతో ఒక పాప ప్రాణాన్ని కాపాడిన వైనం



న్యూస్ ( జనస్వరం ) : చిత్తూరు నగరంలో రాజశేఖర్ మరియు హేమప్రియ ల రెండు నెలల పాప శ్వాస సంబంధిత వ్యాధితో ప్రాణాపాయ సమస్యతో పోరాడుతున్న రెండు నెలల పాప దియా ను రక్షించుకోవడానికి వాళ్ళ తల్లిదండ్రులు బాధ పడుతున్న సమయంలో ఈ విషయం తెలిసి JSP Revolution Team ద్వారా చాలా మంది జనసైనికులు సహాయం చేశారు. పాపను రక్షించడానికి తమ వంతు ఆర్థిక సహాయం చేశారు. JSP Revolution Team ద్వారా 16300 రూపాయలు సేకరించి దియా తల్లిదండ్రులకు పంపడం జరిగింది. ఎంతోమంది జనసైనికులు చేసిన సహాయం తో 27/11/20 న CNC హాస్పిటల్లో జరిగిన రెండు నెలల పాప సర్జరీ విజయవంతమై పాప సురక్షితంగా ఉండటం తల్లిదండ్రులకి, సాయం చేసిన జనసైనికులకు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగించింది. దియా తల్లిదండ్రులు సహాయం చేసిన జన సైనికులకు ధన్యవాదాలు తెలిపారు.

## జన నివాసాల మధ్య మద్యం షాపును తొలగించాలి : జనసేన నాయకులు




విజయనగరం ( జనస్వరం ) : 42వ డివిజన్, కామాక్షినగర్ లో సుప్రియ రెస్టారెంట్&బార్ ను గృహనివాసాల మధ్య ఉన్న మద్యం దుకాణం తొలగింపులో అధికారుల నిర్లక్ష్యంపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేనపార్టీ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో బాలు మాట్లాడుతూ ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలుచేస్తామని చెప్పి అధికారం దక్కిన తరువాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఏవేవో పేరు తెలియని మద్యంను దించి పేదల రక్తమాంసాలను తింటుందని ఆరోపించారు. ఈ మధ్యనే అధికారులు జననివాసాల మధ్య కామాక్షి నగర్లో బార్ ను పెట్టడానికి లైసెన్స్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్, జిల్లా సూపరెండేంట్ ఆఫ్ పోలీసు, జిల్లా మద్యపాన నియంత్రణ సూపరిడెంట్ గ్రీవిన్స్ లో వినతిపత్రాల్ని ఇచ్చామని అన్నారు. ఇంత వరకు అధికారులు ఈ విషయమై చలించలేదని, అధికారులనిర్లక్ష్యంపై నిరసనగా నిరసన దీక్షను చేబట్టామని, ఇకనైనా అధికారుల్లో చలనం రాకపోతే స్థానికులను అందరినీ కదిలించి, కలసివచ్చిన రాజకీయ పార్టీలతోను, ప్రజాసంఘాలతోను పెద్ద యెత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జనసేన ఝాన్సీ వీరమహిళ తుమ్మి లాక్ష్మీరాజ్ గారు మాట్లాడుతూ కామాక్షి నగర్ లో జననివాసాలమధ్య మద్యంషాపు పెట్టడటంతో తాగుబోతుల ఆగడాలు మొదలయ్యాయని, స్థానిక మహిళలు, ప్రజలు భయాందోళనలో ఉన్నారని తొందరలోనే అధికారులు ఈ సుప్రియ బార్ ను కామాక్షి నగర్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరమహిళలు ఈశ్వరమ్మ గారు, ముదిలి సర్వమంగల గారు, త్యాడ కనక మహాలక్ష్మి, జనసేన నాయకులు లోపింటి కళ్యాణ్, ఏంటి రాజేష్, భాస్కరరావు, శివకుమార్ గారు, కారి రాజేష్ బాబు, రామకృష్ణ గారు, నలమరాజు, కుమార్, స్థానిక మహిళలు, ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## విశాఖలో ఇల్లు దగ్ధమైన కుటుంబానికి జనసేన పార్టీ తరుపున ఆర్థిక సహాకారం



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం 88 వార్డ్ కాపు జగ్గరాజు పేట లో అడవివరపు అప్పారావు గారు పూరిల్లు దగ్ధమై ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులు వచ్చారు. కానీ ఎటువంటి తక్షణ సహాయం అందించలేదని ఆ కుటుంబ సభ్యులు అన్నారు. ఈ విషయం తెలుసుకొని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో 88 వార్డ్ జనసేన పార్టీ తరపున రూ.5,000 తక్షణ సహాయం అందించారు. మీకు ఎల్లవేళలా జనసేన పార్టీ భరోసా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రూ.50,000 తక్షణ సాయం మరియు పక్కా ఇల్లు కట్టించాలని వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గల్లా రమేష్, సిరిసిల్ల అప్పారావు, కర్రీ హనుమంతు, రాజ్ కుమార్, చిన్న, గవర్ శీను, మనోజ్ మరియు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## రైతులను తక్షణమే ఆదుకోవాలి : రామచంద్రాపురం ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్



తూర్పుగోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు రామచంద్రపురం పట్టణములో నివర్ తుఫాను కారణంగా వరి పంట పూర్తిగా మునిగిపోయి తడిసిపోసి మొలకలు రావడం వలన రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగింది. రైతులు వారా సుదాకర్ గారు, కొండేపల్లి శ్రీను గారు ముచ్చిమిల్లి రైతులు, పట్నాల మహలక్ష్మి రావు గారు మద్య నగర్ రైతులు, వారా నాగేశ్వరరావు గారు, కమ్మవారి సావరం రైతుల యొక్క నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది. వరి రైతులు సమస్యలను చంద్రశేఖర్ గారు తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గంలో నివర్ తుఫాను కారణంగా పంటలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వ అధికారులు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### మీ అయ్య జాగీరా రాష్ట్రం

( మొదటి పేజీ తరువాయి )

మద్దతు పలికే వారిని మర్చిపోను. సామాన్యుల సమస్యలపై నిలబడే వ్యక్తిని నేను. భయపడే వ్యక్తులం కాదు. సింహపురి బిడ్డలం. నా ఊరు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి మనిషికి అండగా ఉండమని నేర్పింది. అందుకే రోడ్డు మీదకు వచ్చా. నెల్లూరు జిల్లా సామాజిక స్పృహ ఉన్న జిల్లా. మన కోసం నిలబడిన ప్రజలకు ఏదో ఒకటి ఇవ్వాలి అని నేర్పిన జిల్లా. మీరంతా బయటకు వచ్చి రైతుల పక్షాన నిలబడినందుకు పేరు పేరునా ధన్యవాదాలు. పార్టీ నాయకులు తుపాను నష్టం గురించి వివరించి రైతులు బాధల్లో ఉన్నారని చెప్పారు. కోవిడ్ పరిస్థితుల్లో బయటకు వెళ్లొద్దని చాలా మంది చెప్పారు. అంత మంది కష్టాల్లో ఉన్నప్పుడు కాకపోతే ఎప్పుడు రావాలి బయటకు. అన్నంపెట్టే రైతు కష్టాల్లో ఉంటే ఇంట్లో కూర్చుని ఉపయోగం ఏంటి. ఈ పరిస్థితుల్లో వారికి భరోసా కల్పించేందుకే వచ్చా. నివర్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 35 వేల పరిహారం ఇవ్వాలి. వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీ తరఫున జై కిసాన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాం. జనసేన నాయకులు ధైర్యంగా గ్రామాల్లోకి వెళ్లండి. రైతులకు, ప్రజలకు అండగా నిలబడండి" అన్నారు.

### నష్టపరిహారంగా మనం పన్నులుగా కట్టిన సొమ్ముని ఇవ్వమని నిలదీయండి

"ఎన్నికలు వస్తే మన రాజకీయ నాయకులు రూ. 100 కోట్లు – రూ. 150 కోట్లు ఖర్చు చేస్తారు. అలాంటి నాయకులు.. వరదలు, తుపానులు వచ్చి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం ఒక్క రూపాయి కూడా బయటకి తీయరు" అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు అన్నారు. ఓటుకి రెండు వేలు ఇచ్చిన నాయకులు... భారీ వర్షాలకు తడిసిపోయిన మగ్గానికి వారి వంతుగా రెండు వేలు ఇవ్వాలి అన్నారు. ఇవ్వకపోతే ఎందుకివ్వరని అడగమని సూచించారు.

నివర్ తుపాను మూలంగా కలిగిన నష్టాన్ని పరిశీలించేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన పర్యటన నాలుగో రోజు నెల్లూరు జిల్లాలో సాగింది. ఈ పర్యటనలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఉన్నారు. వెంకటగిరిలో నిర్వహించిన బహిరంగ సభలో శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ.. "వైసీపీ నాయకుల సొంత డబ్బులు ఇవ్వకపోతే మనం టాక్సులు కట్టిన డబ్బులు ఇవ్వమని నిలదీయండి. వారు వద్దు అనుకున్న మద్యం ఆదాయం మీద వచ్చిన డబ్బులు ఇవ్వమనండి. ఏ ఎమ్మెల్యేకీ భయపడవద్దు. మనం ఆంధ్రులం, సింహపురి బిడ్డలం, మీ వెనుక నేనుంటా. వాళ్ల సొంత డబ్బులు ఏమీ ఇవ్వట్లా. సిమెంటు ఫ్యాక్టరీలు, లిక్కర్ వ్యాపారాల నుంచి వచ్చిన డబ్బులు అడగడం లేదు. మనం అడిగేది మన ఉమ్మడి సొమ్ము. ఇచ్చే వరకు అడగకపోతే వారు ఎప్పటికీ బయటికి రారు. చివరి నేతన్నకు సహాయం అడిగేంత వరకు వైసీపీ నేతల్ని నిలదీసి అడగండి.

తుపాన్ ప్రభావం వల్ల 17 లక్షలకు పైగా ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. నివర్ తుపాను పంటలతోపాటు వెంకటగిరిలో ఉన్న వేలాది మగ్గాలను నీట ముంచింది. దారి పొడుగునా చేనేతలు వారి కష్టాలు చెబుతుంటే బాధ కలిగింది. నేను కోట్ల రూపాయలు తీసుకుని బ్రాండ్లకు ప్రమోషన్ చేయను.. కూల్ డ్రింకులు తాగండి.. అవి వాడండి ఇవి వాడండి అని చెప్పను.. నేను ఒకటే చెబుతా- వెంకటగిరి చేనేత వాడుదాం అని చెబుతా. చేనేత మన కళ. అలాంటి చేనేత బతికుండాలని కోరుకునే వాడిని నేను. మన వెంకటగిరి చేనేత వాడుదాం.. మన పొందూరు ఖద్దరు వాడుదాం అని చెబుతా. చేనేత కళాకారులు, కార్మికులు ఏదైనా పేరు పెట్టండి.. వ్యవసాయం ఎంత లాభసాటిగా ఉండాలనుకుంటానో చేనేత రంగం కూడా అంత లాభసాటిగా ఉండాలని కోరుకునే వాడిని. చేనేత మగ్గాలు నేసే ఆడపడుచులకు ఎలాంటి బాధలు ఉంటాయో తెలుసు. నేను కోరుకునేది చేనేతలు బలపడాలి. వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలి. వారి బిడ్డల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటాను.

చేనేతలకు అండగా ఉంటామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం కొంత మందికే అండగా ఉంది. కొంత మందికే డబ్బులిచ్చి చాలా మందిని వదిలేసింది. నేను ఎన్నికల కోసం రాలేదు. సగటు మనిషి బాధలు చూసి వచ్చాను. ఈ రోజు బయటికి వచ్చి మాట్లాడుతున్నాం అంటే చేనేత కార్మికుల బాధలు నన్ను కదిలించాయి. మీకు నేను అండగా ఉంటాను. దారి పొడుగునా చేనేత కార్మికుల సమస్యలు తెలియచేశారు. మంగళగిరిలో చేనేత కార్మికుల కోసం ప్రత్యేక సదస్సు పెడదాం. సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను. వారు మాట వినకపోతే అప్పుడు ఏం చేయాలో అది చేస్తాను. ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నా మద్యం మీద వచ్చే ఆదాయం వద్దనుకుని మద్యపాన నిషేధం చేస్తామన్నారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బు రైతులు, చేనేత కార్మికులకు పంచండి. ఆకలితో బాధపడుతున్న చేనేత కుటుంబాలకు ఇవ్వండి. ఈ రంగంలో సమస్యలు అందరికీ తెలియజేసేందుకు చేనేత గర్జన, ర్యాలీ నిర్వహిద్దాం. ర్యాలీని నేనే ముందుండి నడిపిస్తాను.

యువత సిఎం..సిఎం అని పిలుస్తుంటే దాన్ని నేను బాధ్యతగా తీసుకుంటా.. గెలిస్తే గెలుస్తాం.. గెలవకపోయినా జనసేన పార్టీగానీ, నేనుగానీ, జనసైనికులుగానీ మీకు అండగా ఉంటాం. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అద్భుతాలు చేస్తాం అని అడగను. పదవి ఇచ్చినా ఇవ్వకున్నా తుదిశ్వాస వరకు మీకు అండగా నిలబడతాను. నివర్ తపాను వల్ల నష్టపోయిన పంటలకు ఎకరాకి రూ. 35 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాం. ముందస్తుగా రూ. 10 వేలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం స్పందించని పక్షంలో 7వ తేదీన జిల్లాల్లో నిరసన దీక్షలు చేపడతాం" అన్నారు. అంతకు ముందు వెంకటగిరి బీసీ కాలనీలో తడిసిపోయిన చేనేత మగ్గాలు పరిశీలించారు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటన సందర్భంగా...

## ఎన్నికల కోసం కోట్లు ఖర్చు చేస్తారు.. జనం కోసం ఒక్క రూపాయి తీయరు

నాయకులు ఎన్నికల కోసం కోట్లు ఖర్చు చేస్తారుగానీ జనం క్షేమం కోసం అంటే జేబు నుంచి ఒక్క రూపాయి కూడా తియ్యరు అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు అన్నారు. మనం కట్టే పన్నులతో వారు జేబులు నింపుకుంటున్నారన్నారు. నెల్లూరు జిల్లాలో నివర్ తుపాను బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఆయన శనివారం నెల్లూరు నుంచి బయలుదేరి గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో పర్యటించారు. మార్గమధ్యంలో గూడూరు, తిప్పవరప్పాడుల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ.. "రైతులకు అండగా ఉండేందుకు వచ్చాను. ప్రభుత్వం రైతులకు తక్షణ సాయంపై స్పందించని పక్షంలో ఈ నెల 7వ తేదీన అన్ని నియోజకవర్గాలో రైతులకు అండగా నిలిచేందుకు నిరసన తెలపాలని నిర్ణయించాం. గూడూరు నుంచి తిప్పవరప్పాడు మధ్య రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయి. రోడ్డు మీద ప్రయాణిస్తున్నట్టు లేదు పడవల్లో వెళ్తున్నట్టుంది. ఆంబులెన్స్ ఎదురొచ్చింది. అందులో ఓ గుండెపోటు వచ్చిన వ్యక్తో, ప్రసవం కోసం వెళ్తున్న మహిళో ఉంటే పరిస్థితి ఏంటి. ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీల్లో తీసుకువస్తారు. ఈ రోడ్ల మీద కూడా పరిస్థితి అలాగే ఉంది. వర్షానికి ముందు రోడ్లు వేస్తారు. రెండు రోజుల్లో కొట్టుకుపోతాయి. ఎక్కడ చూసినా అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. మనం కట్టే పన్నుల సొమ్ము నుంచి వారు సంపాదించుకుంటారు. నాయకుల ఇళ్ల ముందు రోడ్లు ఉంటాయి తప్ప గ్రామాల్లో కనబడవు. ప్రజా సమస్యలపై స్పందిస్తున్న జనసైనికుల మీద దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం" అన్నారు. తిప్పవరప్పాడు గ్రామంలో శ్రీ పవన్ కల్యాణ్ గారు జనసేన జెండా దిమ్మెను ఆవిష్కరించారు. అంతకుముందు గూడూరు క్లాక్ టవర్ సెంటర్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వెంకటగిరి నియోజకవర్గంలోని రావి గుంటపల్లి గ్రామంలో ఉన్న కోస్టల్ వేస్ట్ మేనేజ్ మెంట్ డంప్ యార్డ్ వల్ల తమ గ్రామంతోపాటు పరిసర 30 గ్రామాలు కాలుష్యం బారిన పడి జనం రోగాల పాలవుతున్నారు అని భారీ బ్యానర్ తో కూడలిలో నిలిచారు. వారి నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "విషతుల్యాల కారణంగా 30 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీరు, నేల విషతుల్యంగా మారి ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది. పశువులు చనిపోతూ ఉన్నాయి అని రావిగుంటపల్లి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

జనసేన పార్టీ సిద్ధాంతమైన పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి బాధితులకు అండగా ఉంటాం. స్థానిక జనసైనికులు, నాయకులతో మాట్లాడి ప్రభుత్వం కదిలివచ్చేలా పోరాటం చేస్తాం. రైతాంగానికి అండగా ఉండడానికి వచ్చాం. తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 35 వేల పరిహారం ఇవ్వాలి. రూ. 10 వేలు తక్షణ సాయం అందించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 70 వేల ఎకరాల పంట నష్టం వాటిల్లింది. మద్యం అమ్మకాల ద్వారా సంపాదించిన డబ్బు రైతులకు పరిహారంగా ఇవ్వవమని కోరుతున్నాం" అన్నారు. నెల్లూరు నుంచి గూడూరు వెళ్తుండగా జాతీయ రహదారిపై పాత వంతెన వద్ద రహదారిపై వరద నీరు పారుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.

## జనసైనిక్ పంచ్

జయప్రకాష్ ( జనసైనికుడు )

» జనసైనికులను మీరు ఒకరిని అడ్డుకుంటే 10 మంది వస్తారు. 10 మందిని అడ్డుకుంటే 100 మంది జనసైనికులు వస్తారు. అడ్డుకున్న ప్రతిసారి మీ అన్యాయాలను ఎదురించడానికి జనసేనానితోలక్షలసైన్యంవస్తూనేఉంటుంది.

## మార్గం మధ్యలో రోడ్డు మీద యువకులను ఆశ్చర్యపరచిన జనసేనాని...

నివర్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా నెల్లూరు నుండి వెంకటాచలం చేరుకునే మార్గం మధ్యలో బాలయపల్లి మరియు గొల్లపల్లి గ్రామాలకు చెందిన యువకులతో పవన్ కళ్యాణ్ గారు కాసేపు ముచ్చటించారు. మార్గం మధ్యలో కారు నుండి దిగిన పవన్ కళ్యాణ్ గారు దగ్గరలో ఉన్న కల్వర్టు మీద కూర్చుని యువకులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు.



మీ గ్రామాల్లో రోడ్లు ఎలా ఉన్నాయని పవన్ కళ్యాణ్ గారు అడగగా ఎదో తూ తూ మంత్రంగా వేసిన రోడ్ల గురించి ఏం చెబుతాం అన్న అని యువకులు బదులిచ్చారు.మన ఉమ్మడి శ్రమ తో వచ్చిన డబ్బులు గురించి మన యువతే బలంగా మాట్లాడాలి, ఇవేమీ నాయకుల జేబుల్లో నుండి తీసి ఇస్తున్న డబ్బులు కాదు. మీరు విడి విడిగా ఉండకండి, కలిసి బలంగా మాట్లాడండి అని పవన్ కళ్యాణ్ గారు కోరారు. అనంతరం మరో యువకుడు మాట్లాడుతూ మేము మీ సినిమాలకు అభిమానులం కాదు అన్న, మిమ్మల్ని రాజకీయంగా అభిమానిస్తాం..మిమ్మల్ని మొదట నేను నమ్మలేదు, నాకు మిమ్మల్ని నమ్మడానికి నాలుగు సంవత్సరాలు పట్టింది. నేను మిమ్మల్ని

అభిమానించడం మొదలు పెట్టిన తర్వాత మా ఇంట్లో ప్రతిరోజూ మా నాన్నతో మీ విషయంలో గొడవ పెట్టుకునేవాడినని అన్నాడు. ఇలా జరిగిన కొన్ని రోజులకే మా నాన్న కూడా మీ గురించి అందరితోనూ గొడవ పెట్టుకోవడం మొదలుపెట్టాడు. కనిపించిన వారందరితో జనసేనకు ఓటెయ్యమని చెప్తున్నారు. నువ్వు పవన్ కళ్యాణ్ గారికి మద్దతు తెలుపుతున్నావేంటి నాన్న అని నేను అడగగా నాకు కూడా ఆయన గురించి తెలుసు అన్నారు, అక్కడే మార్పు మొదలయ్యింది అని ఆ యువకుడు పవన్ కళ్యాణ్ గారితో ఆనందంగా, గర్వంగా అన్నాడు. రాజకీయాలు నాకు సరదా కాదు, ఒక్కొక్కరు ఓటుకి 2000 రూపాయలు తీసుకోవడం వల్ల నైతికంగా మనం ప్రశ్నించే హక్కును కోల్పోతున్నాం అని పవన్ కళ్యాణ్ గారు అన్నారు. పుస్తకాల్లో ఉండే దానికి, నిజంగా ఉండేదానికి చాలా తేడా ఉంటుంది. నేను నిన్న మీ దగ్గరకు వచ్చేటప్పుడు నన్ను ఆపేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నించారు. ఇంతలో యువకుడు మాట్లాడుతూ మీరు మా దగ్గరకు వస్తే వాళ్ళ అవినీతి ఎక్కడ బయటపడుతుందో అని భయం అన్న అన్నాడు.



స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది వారి జీవితాలను త్యాగం చేసారు, వారి కోసం ఈ దేశం కోసం మనం ఎంతోకొంత బాధ్యతగా బతకాలి. అందుకే నేను న సినిమాల్లో దేశ భక్తి గురించి చెప్పేందుకు పాటలు పెట్టేవాడిని. మీరు నా మీద ప్రేమ, అభిమానంతో ఇక్కడ నాతో కూర్చున్నారు అని పవన్ కళ్యాణ్ గారు అనగా.. ఒక యువకుడు మీ మీద ప్రేమ కంటే మీ వల్ల సమాజంలో మార్పు వస్తుందని భావించి ఇక్కడకు వచ్చాం అన్న అన్నాడు. నేను ఓడిపోయినా నాకు ఎప్పుడూ భయం కలగదు. కులాలు, మతాలు గురించి నాకు మాట్లాడడం ఇష్టం ఉండదు అని పవన్ కళ్యాణ్ గారు చెప్తున్న వేళ..అబ్దుల్ ఖాదిర్ గారు పవన్ కళ్యాణ్ గారిని పిలిచారు, వెంటనే పవన్ కళ్యాణ్ గారు స్పందించి అతనిని కల్వర్టు మీద పక్కనే కూర్చోపెట్టుకున్నారు. నా సభ జరిగేటప్పుడు ఎక్కడైనా నమాజు జరిగితే నేను నా సభను కొంతసేపు ఆపేస్తాను. అది నాకు అన్ని మతాల మీద ఉన్న గౌరవం. నాకేదో అద్భుతాలు జరుగుతాయని రాజకీయాల్లోకి రాలేదు, వచ్చే తరాలు కోసం రాజకీయాల్లోకి వచ్చా అని పవన్ కళ్యాణ్ గారు అన్నారు. చేనేత కార్మికుల మగ్గాలు తడిచిపోయాయ్, ఒకసారి మీరు వచ్చి ఆ కార్మికుల కష్టాలు చూడామని ఒక యువకుడు కోరగా మీరు ముందు ఉండి నన్ను అక్కడకు తీసుకెళ్లండి అని పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఎవరైనా మీ మీద దాడులు చేస్తే మీరు ఎలాంటి వారో మేము అలాంటి వాళ్ళమే, మీరు దాడులు చేస్తే భయపడం అని చెప్పండి. ఒక్కరు వస్తే 10 మంది వెళ్ళండి అని పవన్ కళ్యాణ్ గారు యువకులకు ధైర్యం చెప్పారు.

## నష్టపోయిన రైతాంగానికి మద్దతుగా 7న నిరసన దీక్ష

నివర్ తుపాను కారణంగా నష్టపోయిన రైతాంగానికి తక్షణ సాయంగా రూ. 10 వేల రూపాయిల ఆర్థిక సాయం అందించాలనీ, ఎకరాకి రూ. 35 వేల ఆర్థిక సాయం ప్రకటించాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి ఏ విధమైన ప్రకటన రాని పక్షంలో రైతాంగానికి మద్దతుగా ఈ నెల 7వ తేదీన అన్ని జిల్లాల్లో జనసేన పార్టీ నిరసన దీక్షలు చేపడుతుందని తెలిపారు. నివర్ తుపాను బాధిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా నెల్లూరు నగరంలో శనివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "పంట నష్టం రూ. 35 వేలు అన్నది జనసేన పార్టీ చేస్తున్న డిమాండ్ కాదు. క్షేత్ర స్థాయిలో రైతులతో మాట్లాడినప్పుడు ఎకరాకి రూ. 35 వేల నుంచి రూ. 40 వేలు సాయం చేయాలన్న డిమాండ్ వారి నుంచి వెలువడింది. వరుసగా మూడు పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బ తినడంతో రైతులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. వాలి పోయిన పంటను తీయాలన్నా ఎకరాకి రూ. 8 వేలు నుంచి రూ. 10 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంది. అయితే కళ్ళ ముందే పంట ఉన్నా తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. రూ. 35 వేలు ఇస్తే ఎంతో కొంత బయటపడతారు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందు ఆ డిమాండ్ పెట్టాం. తక్షణ సాయం అందించడానికి 48 గంటల సమయం ఇచ్చాం. ఈ పరిస్థితుల్లో మనుషులు మనోనిబ్బరం కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి తక్షణ సాయం అందించాలి.

రూ. 35 వేలు పంట నష్ట పరిహారంతోపాటు రూ. పది వేలు తక్షణ సాయం అందించాలని అడుగుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన కరువయ్యింది. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదా అంటే మంత్రులు నుంచి వైసీపీ నాయకుల వరకూ అంతా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలంగా ఉందని చెబుతున్నారు. మద్యపానం మీద వచ్చే ఆదాయం వద్దనుకునే వైసీపీ నాయకులు మద్య నిషేధం చేస్తామన్నారు. ఇప్పుడు ఏటా రూ. 16 వేల కోట్ల పై చిలుకు ఆదాయం మద్యం అమ్మకాల ద్వారా వస్తోంది. వైసీపీ నాయకులకు ఆ ఆదాయం అక్కరలేనప్పుడు మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం రైతులకు అందచేయండి. ఐదు జిల్లాల్లో నివర్ తుపాను కారణంగా 17 లక్షల పైచిలుకు ఎకరాలు నష్టం వాటిల్లింది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని నష్టపోయిన రైతులకు అందచేయండి.

వైసీపీ నాయకత్వం మద్యపాన నిషేధం చేస్తామని చెప్పారు. అంచెలంచెలుగా చేస్తామన్నారు. తీరా చూస్తే గవర్నమెంటు మద్యం అమ్మకాలు చేపట్టింది. చిత్రవిచిత్రమైన బ్రాండ్లు అమ్ముతున్నారు. బూమ్, సుప్రీం, ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్ర గోల్డ్ అంట. బంగారు తెలంగాణ విన్నాం గానీ.. బంగారు ఆంధ్రను బ్రాండ్ల రూపంలో అమ్ముతారని ఇప్పుడే విన్నాం. బంగారు ఆంధ్ర అంటే 151 మందితో మంచి పాలన అందిస్తారనుకున్నాం. ఆంధ్ర గోల్డ్ అంటూ మందు బాటిల్స్ అమ్ముతారనుకోలేదు. ప్రెసిడెంట్ మెడల్ తో పాటు సిఎం మెడల్ అని, వైసీపీ స్పెషల్ అని కూడా బ్రాండ్లు అమ్మి సొమ్ము చేసుకోండి. వచ్చిన డబ్బును మాత్రం తుపాను కారణంగా నష్టపోయిన రైతాంగానికి ఇవ్వమని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. రైతులు బయటకి వస్తే పరిస్థితులు మరో విధంగా మారిపోతాయి. మహారాష్ట్రలో చూస్తున్నాం పరిస్థితి ఎలా ఉందో. భూమి దున్నే రైతుకి ముఖ్యంగా కౌలు రైతుకి జనసేన అండగా ఉంటుంది. పార్టీ తరపున జైకిసాన్ అనే కార్యక్రమాన్ని తీసుకువస్తున్నాం. సీనియర్ నాయకులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో కూర్చుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు భవిష్యత్తులో ఏం చేయాలో ప్రణాళిక రచిస్తాం. ఇది ఒక్క రోజులో పోయే సమస్య కాదు.

నివర్ తుపాన్ వల్ల జరిగిన నష్టం కంటే అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టమే ఎక్కువ ఉంది. సోమశిల రక్షణ గోడ లేకపోవడం, ఆయకట్టు నిర్మాణం లేకపోవడం, చిన్న చిన్న రిపేర్ల పట్ల నిర్లక్ష్యంగా ఉండడం, కనీసం రూ. 25 వేల విలువ చేసే గేట్లు ఎత్తే వైర్లు కూడా లేకపోవడం వంటి నిర్వహణ లోపాలు ఉన్నాయి. సెప్టెంబర్ లో కూడా నిర్వహణ లోపం వల్ల వరదలు వచ్చాయి. ఇప్పుడు వరదలకు నెల్లూరు నగరంలోనే 30 బస్తీలు మునిగిపోయాయి. అలాగే రాయలసీమలో కూడా.

మరో అంశం నదీ పరివాహక ప్రాంతాలలో సమస్య. బాహుదా, స్వర్ణముఖి, మాండవ్య పరివాహక ప్రాంతాల్లో భూమి కోతకు గురై పంట మొత్తం పాడవడంతోపాటు భూమి కోతకు గురైంది. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూమి కోతకుగురయ్యింది.రైతులకుఎకరంపొలంఉంటే అందులో అర ఎకరం కోతకు గురైపోయింది. ఆ ప్రాంతంలో పొలాలు నిలబెట్టుకునేందుకు తిరిగి మట్టి ఫిల్ చేసుకోవడానికి ప్రభుత్వం సహకారం అందించాలి. మైనింగ్ శాఖ నుంచి అనుమతులు ఇప్పించాలి. అలాగే కడప టౌన్ లో బుగ్గవంకను సరిగా నిర్వహించకపోవడం వల్ల కడప టౌన్ లో 20 వేల కుటుంబాలు నిర్వాసితులయ్యారు. మా నాయకులు అక్కడ ఫోటోలు చూపిస్తుంటే చాలా బాధ కలిగింది. మా నాయకులు అక్కడ ఫోటోలు చూపిస్తుంటే చాలా బాధ కలిగింది. రైల్వే కోడూరులో విపరీతంగా పంట నష్టం జరిగింది. వారికి అండగా ఉండాలని కోరుకుంటున్నాం. ఇంత పంట నష్టం జరిగితే అసెంబ్లీ సెషన్స్ లో దాని మీద చర్చకు కేవలం ఒక్క రోజు కేటాయించారు. మిగిలిన నాలుగు రోజులు.. ఒకరిని ఒకరు ఎద్దేవా చేసుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు. పాదయాత్రలు చేసిన ముఖ్యమంత్రి గారు ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం తాలూకు కష్టాలను స్వయంగా తెలుసుకుని వారికి అండగా ఉండాలని కోరుకుంటున్నాం.

జీహెచ్ఎంసీ ఎన్నికలు ప్రజలు ఒక మార్పు కోరుకుంటున్నారన్న విషయం అర్థమయ్యింది. కొత్త తరహా పాలనా వ్యవస్థను కోరుకుంటున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఒక నగర ఎన్నికలుగా చూడలేదు. ఒక విశ్వనగర ఎన్నికలుగా చూశారు. అందుకే కేంద్ర నాయకత్వం రావడం.. అన్ని ప్రాంతాల ప్రజలకు ఇది సురక్షిత నగరం అన్న ఒక సంకేతం ఇవ్వడం జరిగింది. జనసేన శ్రేణులు 60 డివిజన్లలో పోటీ చేద్దామనుకున్న పరిస్థితుల్లో బీజేపీతో ఇక్కడ అవగాహనతో ముందుకు వెళ్తే మంచిది అనిపించింది. ఒక్క ఓటు కూడా బయటకు వెళ్లకూడదు అన్న ఒక్క పిలుపు మేరకు 60 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. బీజేపీ గెలుపులో జనసైనికులు వారికి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు ఫోన్ చేసి సహకరించినందుకు జనసేన శ్రేణులు, జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపాను. ఈ సందర్భంగా పెద్దన్న లాంటి డాక్టర్ లక్ష్మణ్ గారికి శుభాకాంక్షలు. బీజేపీ తెలంగాణ అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ గారు అందరినీ సమాయత్తపరిచినందుకు ధన్యవాదాలు. టైగర్ సంజయ్ అనే స్థాయికి ఆయన ఎదిగారు. తిరుపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి అది ఇచ్చే నివేదిక మీద ముందుకు వెళ్తాం. తక్కువ సమయంలో పర్యటనకు ఏర్పాట్లు చేసిన నాలుగు జిల్లాల నాయకులకు ధన్యవాదాలు" అన్నారు.

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "నివర్ తుపాన్ వల్ల రైతాంగం, రైతు కూలీలు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది మూడు ప్రకృతి విపత్తులు సంభవించడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. నాలుగు జిల్లాల్లో పర్యటించి రైతులతో మాట్లాడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల నుంచి ఎదురైన చేదు అనుభవాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నెల 2వ తేదీన కృష్ణా జిల్లాలో మొదలైన ఈ పర్యటన గుంటూరు, చిత్తూరు జిల్లాల మీదగా ఇవాళ నెల్లూరుకు చేరుకుంది. ఈ పర్యటనలో చాలా మంది రైతులు తమ ఆవేదనను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకొచ్చారు. హైవేలపైకి వచ్చి వాళ్ల పడుతున్న కష్టాలను వివరించారు. నిన్న నెల్లూరు జిల్లా ముఖ్య నాయకులతో సమావేశమయినప్పుడు... ఇక్కడ పరిస్థితులను వాళ్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వెనకబడిపోయాయని, ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడంలో, ఫ్లడ్ మేనేజ్మెంట్ విషయంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యిందని వివరించారు. ఈ పర్యటనలో చాలా మంది రైతులు తమ ఆవేదనను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకొచ్చారు. భారీ వర్షంలో కూడా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి బ్రహ్మరథం పట్టిన ప్రతి ఒక్క జనసైనికుడికి, నాయకులకు పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా"ని అన్నారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ అర్హం ఖాన్, ప్రధాన కార్యదర్శులు శ్రీ టి.శివ శంకర్ శ్రీ సత్య బొలిశెట్టి, పి.ఏ.సి సభ్యులు శ్రీ మనుక్రాంత్ రెడ్డి, డాక్టర్ పి. హరిప్రసాద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీకాళహస్తి నియోజకవర్గం పర్యటన

నివర్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీకాళహస్తి నియోజకవర్గం పొయ్య గ్రామానికి విచ్చేయడం జరిగింది. బారి వర్షం సైతం లెక్క చేయకుండా బయట వచ్చి రైతులతో మాట్లాడడం, వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన వైసీపీ నాయకులకు తీవ్రం గా హెచ్చరికలు ఇవ్వడం జరిగింది. రైతులను పరామర్శించడానికి వస్తె రైతులను బయబ్రంతులకు గురిచేసి స్థానిక గ్రామ రైతులను రానివ్వకుండా ,రైతులు సమస్యను చెప్పుకోవడానికి వస్తె వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని బెదిరిస్తే ఊరుకోమని , ఆంధ్ర రాష్ట్రం, చిత్తూరు జిల్లా మీ అయ్య జాగీరు కాదు అని హెచ్చరించడం జరిగింది. ఇటీవలే శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచర్జి శ్రీమతి వినుత కోటా గారి ఇంటి పై, కార్ పై జరిగిన దాడి ని తీవ్రం గా ఖండిస్తూ!! పదే పదే మా నాయకుల పై, జనసైనికుల పై దాడి చేస్తే చూస్తూ ఊరుకోం ఇంకో సారి రిపీట్ ఐతే ఇంటికొచ్చి చొక్కా పట్టుకుని కొడతాం అని స్థానిక అధికార పార్టీ నాయకులను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. రైతులకు గిట్టుబాటు ధర కాదు , లాభ సాటి ధర వచ్చేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. రైతుల తో మాట్లాడిన అనంతరం నాయుడు పేట కి బయలుదేరారు.

## పోరాడి ఫలితం సాధించిన బీజేపీ - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

జీహెచ్ఎంసీ ఎన్నికలలో ఒక ధృఢ సంకల్పంతో పోరాడి ప్రజల మనసులను గెలుచుకున్న బీజేపీ అధినాయకత్వానికీ, బీజేపీ తెలంగాణ అధ్యక్షునిగా మరో విజయాన్ని అందుకున్న శ్రీ బండి సంజయ్ గారికి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు శ్రీ కిషన్ రెడ్డి గారికి, సీనియర్ నాయకులు డాక్టర్ కె. లక్ష్మణ్ గారికి, బీజేపీ కార్యకర్తలకు శుభాభినందనలు. ఎన్నికలను బీజేపీ నాయకులు ఆషామాషీగా భావించలేదు. ఎన్నికల కోసం కార్యకర్తలను సమాయత్తం చేయడంలోనూ, గెలుపునకు వ్యూహ రచనలో బీజేపీ రాష్ట్ర నాయకులు చూపిన చొరవ, తెగువ ఆ పార్టీని విజయపదాన నడిపించాయి. ఇంటింటికీ తిరిగి శ్రమకోర్చి చేసిన ప్రచారం ఈ రోజున ఫలితాన్నిచ్చింది. బీజేపీ విజయానికి జనసైనికుల కృషి కూడా తోడవడం నాకెంతో ఆనందాన్నిచ్చింది. బీజేపీ అగ్రనాయకుల ఎన్నికల ప్రదర్శనలో జనసైనికులు అగ్రభాగాన నిలిచి కదంతొక్కడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం. 60 స్థానాల్లో పోటీకి సిద్ధమైన జనసైనికులు బీజేపీ కోసం పోటీ నుంచి విరమించుకోవాలని కోరినప్పుడు వారి భవిష్యత్తును సైతం పక్కన పెట్టి బీజేపీ ప్రచారంలో మమేకమైన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారి రాజకీయ భవిష్యత్తుకు భరోసాగా ఉంటానని నిండైన మనసుతో హామీ ఇస్తున్నాను అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ప్రజల తీర్పు ఎంతో విలువైనదిగా భావిస్తూ ప్రజాభీష్టానికి అనుగుణంగా తెలంగాణలోనూ, గ్రేటర్ హైదరాబాద్ లోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ తనదైన బాధ్యతను నిర్వర్తిస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బీజేపీ విజయాన్ని పురస్కరించుకుని ఫోను ద్వారా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి తమ ఆనందాన్ని పంచుకోవడం ముదావహం. ఈ సందర్భంగా జనసేన పార్టీకి, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు చెప్పడం ఎంతో సంతోషాన్నిచ్చింది. బీజేపీతో భవిష్యత్తులో పరస్పర సహకారంతో కలిసి తెలంగాణలో కూడా పని చేస్తామని స్పష్టం చేస్తున్నాను. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ నా తరఫున, జనసేన పార్టీ శ్రేణుల తరఫున అభినందనలు తెలియచేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

## 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న వైసీపీకి జనసేన అంటే ఎందుకంత భయం

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వచ్చాను... అధికారాన్ని అడ్డుపెట్టుకుని మమ్మల్ని ఆపగలిగితే ఆపండి అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. పంటలు నష్టపోయిన రైతులను పరామర్శిద్దామని వస్తే ఆపే ప్రయత్నం చేస్తున్నారు.. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న వైసీపీకి జనసేన అంటే ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. ఇది ఏమైనా మీ జాగీరా అంటూ నిలదీశారు. ఈ రాష్ట్రంలో ప్రతి గ్రామంపైనా వైసీపీకి ఎంత హక్కు ఉందో మాకూ అంతే హక్కు ఉందని... అధికారం ఉంది కదా అని పోలీసుల సాయంతో అడ్డుగోడలు కడదామని చూస్తే వాటిని బద్దలు కొట్టుకుని ముందుకు వెళ్తామని హెచ్చరించారు.



నివర్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, రైతుల్ని పరామర్శిస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఉన్నారు. నాయుడుపేటలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతులు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ..

"పరామర్శకు వచ్చిన మమ్మల్ని ఆపితే ఆపండి చూద్దాం. ఓడిపోతే చాలా మంది బయటకు రారు.. ఆశయం ఉన్నవాడికి గెలుపు ఓటములతో పని లేదు. వైసీపీ నాయకులకు ఛాలెంజ్ చేస్తున్నా.. మీ అధికారాన్నిఅడ్డుపెట్టుకుని మమ్మల్ని ఆపండి చూద్దాం. ఈ ప్రాంతం మీ జాగీరా.. నేను వస్తే ఆపుతారా.. ఎంత మందిని ఆపుతారు? ఇక్కడికి వచ్చిన ఒక్క జనసైనికుడిని ఆపండి చూద్దాం. నేను రైతుల్ని పరామర్శించేందుకు వచ్చాను మీతో గొడవ పెట్టుకోవడానికి కాదు. సింహపురిలో పెరిగినవాడిని. ఎవ్వరికీ భయపడను. మేము వైసీపీ నాయకుల్ని రెచ్చగొట్టడం లేదు. మమ్మల్ని రెచ్చగొడితే మాత్రం చూస్తూ ఊరుకోం. రోడ్ల మీదకు రావడానికి కూడా వెనుకాడం.

మీరు స్థాయి దాటి మాట్లాడినంత మాత్రాన భయపడను. పరామర్శకు వచ్చాం. మమ్మల్ని పరామర్శించనీయండి. రెచ్చగొడితే ఏం చేయాలో మాకు తెలుసు. వైసీపీ ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడితే మేమూ ప్రజాస్వామ్య బద్ధంగానే మాట్లాడుతాం. నేను చూడడానికి మాత్రమే యాక్టర్ ని నా లోపల యాక్టర్ ఉండడు .పరాజయం పాలయినప్పటికీ రైతుల కోసం ధైర్యంగా బయటకు వస్తున్నాం.

వైసీపీ నాయకులు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. అధికారం శివుడి మెడలో సర్పం లాంటిది. శివుడి మెడలో ఉన్నంత వరకే దానికి విలువ. రోడ్డు మీదకు వస్తే దాని పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు. అధికారం లేని రోజున వైసీపీ నాయకుల పరిస్థితి కూడా ఏంటో చూసుకోండి. భవిష్యత్తు ఆలోచించుకోండి. మా పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇలాంటి తాటాకుచప్పుళ్లకు పవన్ కల్యాణ్ భయపడడు. అధికారం కోసం అర్రులు చాచే వ్యక్తిని కాదు నేను. అన్యాయం జరిగితే బాధ్యతగా నిలబడతా. పోలీస్ కానిస్టేబుల్ కొడుకుని. పోలీస్ శాఖ అంటే అపారమైన గౌరవం ఉన్నవాడిని. ప్రభుత్వం మాట విని మా పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులుపెడితే దృష్టిలో పెట్టుకుంటా. అధికార వర్గానికి మద్దతు పలికే వారిని మర్చిపోను.

సామాన్యుల సమస్యలపై నిలబడే వ్యక్తిని నేను. భయపడే వ్యక్తులం కాదు. సింహపురి బిడ్డలం. నా ఊరు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి మనిషికి అండగా ఉండమని నేర్పింది. అందుకే రోడ్డు మీదకు వచ్చా. నెల్లూరు జిల్లా సామాజిక స్పృహ ఉన్న జిల్లా. మన కోసం నిలబడిన ప్రజలకు ఏదో ఒకటి ఇవ్వాలి అని నేర్పిన జిల్లా. మీరంతా బయటకు వచ్చి రైతుల పక్షాన నిలబడినందుకు పేరు పేరునా ధన్యవాదాలు. పార్టీ నాయకులు తుపాను నష్టం గురించి వివరించి రైతులు బాధల్లో ఉన్నారని చెప్పారు. కోవిడ్ పరిస్థితుల్లో బయటకు వెళ్లొద్దని చాలా మంది చెప్పారు. అంత మంది కష్టాల్లో ఉన్నప్పుడు కాకపోతే ఎప్పుడు రావాలి బయటకు. అన్నంపెట్టే రైతు కష్టాల్లో ఉంటే ఇంట్లో కూర్చుని ఉపయోగం ఏంటి. ఈ పరిస్థితుల్లో వారికి భరోసా కల్పించేందుకే వచ్చా. నివర్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 35 వేల పరిహారం ఇవ్వాలి. వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీ తరపున జై కిసాన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాం. జనసేన నాయకులు ధైర్యంగా గ్రామాల్లోకి వెళ్లండి. రైతులకు, ప్రజలకు అండగా నిలబడండి" అన్నారు.



## ఒక్క ఛాన్స్ ఇవ్వమంటారు... ఇచ్చాక మీ కోసం నిలబడరు

దళితులు... నిమ్న కులాలను కాపాడుకొనేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తీసుకువచ్చారు... ఆ చట్టాన్ని ఎస్సీలపైనే ప్రయోగించే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ ఇవ్వమంటారు గానీ మీ కోసం నిలబడాలన్న ఆలోచన మాత్రం ఉండదని చెప్పారు. దళితుల పై దళితులతోనే అట్రాసిటీ కేసులు పెట్టించే స్థితికి వైసీపీ ప్రభుత్వం వచ్చిందన్నారు. గురువారం రాత్రి తిరుపతిలో చిత్తూరు, కడప జిల్లాల జనసేన నాయకులతో శ్రీ పవన్ కల్యాణ్ గారు సమావేశం నిర్వహించారు. నాయకులు తమ ప్రాంతాల్లో చోటు చేసుకున్న తుఫాన్ నష్టాన్ని వివరించారు.




ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ రైతాంగం కోసం, కౌలు రైతులకు అండనిచ్చేందుకు దివంగత లాల్ బహదూర్ శాస్త్రి గారి స్ఫూర్తితో జై కిసాన్ పేరుతో ఓ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం చేపడుతున్నాం. సైనికుడు, రైతు లేకపోతే దేశం లేదన్నారు. ఇద్దరికీ అండగా నిలబడాలన్న తపన నాలో ఉంది. సైనిక్ బోర్డుకి నా వంతు సాయం చేశా. రైతు క్షేమంగా ఉండాలన్న లక్ష్యంతో పార్టీ తరఫున మూడు ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములకు శ్రీకారం చుడుతున్నాం. రైతు కన్నీరు పెట్టకూడదు. గిట్టుబాటు ధర కాదు లాభసాటి ధర కావాలి. రైతు ఆనందంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. మట్టి నుంచి సుగంధ పరిమళాలు తీసే వాడు రైతు. ఆ రైతు కష్టం తెలియాలంటే ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్క వేసి దాన్ని పండించి చూడండి. పండిన పంట పోయిన రైతు తాలూకు బాధ ఎలా ఉంటుందో తెలుస్తుంది. ఇంతటి కార్యక్రమాన్ని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి స్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్లడానికి కారణం ఉంది. రైతు కోసం నిలబడేప్పుడు ఎవరో చెబితేనో అడ్డుకుంటేనో ఆగను. రాజధాని రైతుల వ్యవహారంలోగానీ, టమాటా రైతుల కోసం నిలబడేప్పుడుగానీ లాఠీలు విరిగినా వెనుదిరగను.

ప్రస్తుతం వరుస వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులు తీవ్రమైన నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వారికి భరోసా ఇచ్చేందుకే వచ్చాం. వారికి నావంతు బాధ్యతగా ధైర్యం చెప్పేందుకు వచ్చాను. నేను రావడం వల్ల ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన నుంచి ఒక్క రైతు ఆగినా నా ప్రయత్నం సఫలమైనట్టే. తుఫాను కారణంగా 17 లక్షల పై చిలుకు ఎకరాలకు నష్టం వాటిల్లింది. వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ బాధ్యతతో కూడిన పాలనా వ్యవస్థ అవసరం ఉంది. అందుకే రాష్ట్రం బాగుండాలన్న ఉద్దేశంతో బీజేపీ-టీడీపీ కూటమికి మద్దతు ఇచ్చాం. అందుకే బాధ్యతగా

ఉండాలి అనుకున్నాం. నేను పార్టీ పెట్టింది పవర్ కోసం కాదు ప్రశ్నించడం కోసం అని ఎప్పుడూ చెప్పలేదు. అది కొంత మంది నన్ను వాడుకోవడానికి సృష్టించారు. ప్రశ్నించడం అనేది ప్రజాస్వామ్యం వ్యవస్థలో ఒక భాగం మాత్రమే. నా ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు, చట్టం నుంచి మద్దతు లభించనప్పుడు నేను రోడ్డు మీదకు వస్తాను. ప్రతి ఒక్కరికీ హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయి. ఆ బాధ్యతను తీసుకోవాలి పారిపోకూడదు.

రాయలసీమలో అధికార పార్టీ వారు దాడులు చేస్తున్నారు, కేసులు పెడుతున్నారు అంటున్నారు. అలా అని భయపడే వాళ్లు భయపడండి. నేను మాత్రం భయపడను. కొడితే ఎదురు తిరుగుతా? అలా అని కేవలం కోపం ఉంటే చాలదు. ఆలోచన కావాలి. ఆలోచిస్తేనే జ్ఞానం వస్తుంది. నేను శ్రీ అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ఫాలో అవుతాను. జి.డి.నెల్లూరు పార్టీ నాయకుడు శ్రీ పొన్న యుగంధర్ దాన్ని ఆచరించి చూపారు. నాయకులు అంటే వారేమీ ప్రత్యేకంగా పుట్టరు. పార్టీ సిద్ధాంతాన్ని, భావజాలాన్ని బలంగా విశ్వసించే శ్రీ యుగంధర్ లాంటి వాళ్లు తమను బెదిరించే వారికి తాటతీసేయగలరు.

మంత్రి వర్గంలో ఉన్నవారు కర్ణుడిలా సహజ కవచకుండలాలతో ఏమీ పుట్టలేదు. వారిలో ఎందరు శ్రీ చిరంజీవి గారిని కలిసేందుకు ఎలా వచ్చారో నాకు తెలుసు. అలాంటివాళ్లు ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారు. ఆశయ బలం ఉన్న వారికి ఓటమి భయాలు ఉండవు. ప్రయాణాలే ఉంటాయి. అధికారం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. అధికారం బాధ్యతతో కూడిన బరువు. ఏ మాత్రం కృతజ్ఞత చూపని వ్యక్తుల కోసం పని చేయాలి. నాయకత్వం అంటే బాధ్యత తీసుకోవాలి. వాళ్లు ఎందుకు చేయలేదు. వీళ్లు ఎందుకు చేయలేదు కాదు. వారు చేసేలా నాయకులే నడిపించాలి. చదువుకున్న వారిలో కూడా కొందరు సైతం అడ్డదారులు తొక్కుతున్న వ్యవస్థకు మద్దతుగా నిలబడడం బాధ కలిగించింది. నన్ను నేను అన్యాయం జరిగినప్పుడు నిలబడే వ్యక్తిగా బయటికి వస్తున్నాను. ఏ మూలకి వెళ్లినా వేలాది మంది జనం వస్తున్నారు. జనం ఓట్లు ఎందుకు వేయలేదు అన్న కోపం నాకు రాదు. ప్రేమ, అభిమానం ఉంది కానీ దాన్ని ఛానలైజ్ చేయాలి. అలా చేయాలి అంటే ముందు నిలబడాలి. అధికారం అంటే మార్పు తీసుకురావడానికి అదొక సాధనం. పవిత్రమైన బాధ్యత. అంతేగానీ సిమెంట్ ఫ్యాక్టరీలు కట్టుకోవడానికో, ఇసుక కాజేయడానికో, మైనింగ్ మాఫియాలు చేయడానికో కాదు. అదే కావాలంటే కాంట్రాక్టర్ అయితే సరిపోతుంది.

ముఖ్యమంత్రి అయిపోతే జీవితం మారిపోతుందని రాజకీయాల్లోకి రాలేదు. కష్టపడే సగటు మధ్యతరగతి మనిషి నుంచి రక్షణ కరువైన ఆడపడుచుల వరకు సమాజంలో ఉన్న నిస్సహాయ వర్గాలకు అండగా ఉండడానికి వచ్చాను. ఎంతసేపూ సమాజం నుంచి ఏమి తీసుకోవాలి అన్న ఆలోచనపోవాలి. ఒక చెట్టు కూడా మనకి ఫలసాయం ఇస్తుంది తప్ప తీసుకోదు. ప్రజా ధనాన్ని దోచేసేవారు ప్రజా ప్రతినిధులయ్యి మన తలరాతల్ని రాస్తున్నారు. ఉన్నతమైన చదువులు చదువుకున్న వారిని శాసిస్తున్నారు. చిరంజీవి గారి లాంటి బలమైన వ్యక్తి పార్టీ పెడితే ఇదే తిరుపతిలో సభకి 10 లక్షల మంది వచ్చారు. అంతటి అఖండ ప్రజాధరణ ఉన్న వ్యక్తిని కూడా మనం నిలబెట్టుకోలేకపోయాం. ఆయన గెలిచి ఉంటే ఆంధ్రప్రదేశ్ కి బలమైన ముఖ్యమంత్రిని చూసేవాళ్లం" అన్నారు.

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "నివర్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల నాయకులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడినప్పుడు... వారు చెప్పిన మాటలు, రైతుల పడుతున్న బాధలు తెలుసుకొని క్షేత్రస్థాయి పర్యటన చేయాలని నిర్ణయించుకున్నారు. కరోనా మహమ్మారిని కూడా లెక్కచేయకుండా రైతులలో భరోసా నింపడానికి ఇవాళ నాలుగు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. నిన్న కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటించి రైతులను పరామర్శించారు. వైసీపీ నాయకులకు పుట్టిన రోజులు చేసుకోవడానికి కరోనా అడ్డురాదు. కానీ... రైతులను పరామర్శించడానికి అడ్డొస్తుంది. తక్షణ సాయంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 10 వేలు ఇవ్వాలని అధ్యక్షుల వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల తరపున నిలబడి పోరాటం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. నిజాయతీతో, సుదీర్ఘ ప్రయాణానికి కట్టుబడి ఎవరైతే పార్టీ కోసం కష్టపడుతున్నారో వారి కోసమే క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని చేపడుతున్నాం. వారికి పార్టీ తరపున ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి వాళ్లు ఒక్కొక్కరు వందమందిని మార్చేలా తయారు చేస్తాం. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తకు రూ. 5 లక్షల ప్రమాద బీమా ఇవ్వలేదు. జనసేన పార్టీ మాత్రమే కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా పాలసీ తీసుకొచ్చింది" అన్నారు.

## రైతులకు లాభసాటి ధర సాధనే జనసేన లక్ష్యం

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కాదు లాభసాటి ధర రావాలన్నదే జనసేన పార్టీ లక్ష్యమని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. అందుకు పార్టీ తరపున "జై కిసాన్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. రకరకాల వ్యవసాయ సంఘాలు, శాస్త్రవేత్తలతో చర్చించి, సంప్రదింపులు జరిపి కార్యక్రమాన్ని రూపొందిస్తామని వెల్లడించారు. నివర్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన నేపథ్యంలో గురువారం సాయంత్రం తిరుపతిలోని మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "తిరుపతికి వచ్చే ముందే రెండు తుపాన్లు రాబోతున్నాయని సమాచారం ఉన్నా... నష్టపోయిన రైతుకు భరోసా కల్పించేందుకు పర్యటన చేయాలని నిర్ణయించుకున్నాం. క్షేత్ర స్థాయిలో పర్యటించిన అనంతరం, మా జిల్లా స్థాయి నాయకులతో కూడా పర్యటనలు జరిపి పంట నష్టంపై నివేదిక తయారు చేస్తాం. ఆ నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించడంతో పాటు ప్రజలకు తెలియజేస్తాం.

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతులకు ప్రభుత్వం నుంచి ఎంతో కొంత సాయం అందుతుంది. కానీ కౌలు రైతులకు మాత్రం అలాంటి సాయం అందడం లేదు. తెలంగాణలో దుబ్బాక ఉప ఎన్నికల్లో ప్రభుత్వం ఓడిపోవడానికి ఒక కారణం కూడా కౌలు రైతులను విస్మరించడమే. క్షేత్రస్థాయి పర్యటనలు చేసినప్పుడు చాలా మంది కౌలు రైతులు నా దగ్గరకు వచ్చి ప్రభుత్వాలు మమ్మల్ని పట్టించుకోవడం లేదని వాపోయారు. భవన నిర్మాణ కార్మికులకు జనసేన పార్టీ ఎంత అండగా నిలిచిందో అదే విధంగా చివరి కౌలు రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది.




ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వాలు మంచి చేస్తే అండగా నిలబడాలి, చెడు చేస్తే నిలదీయాలి. ఇవాళ లక్షల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోతే రూ. 5 వేలు, రూ. 10 వేలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోంది. అది సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం దగ్గర చాలా నిధులు ఉన్నాయి. మద్యం, ఇసుక వ్యాపారం ప్రభుత్వమే చేసి ఇబ్బడి ముబ్బడిగా సంపాదిస్తోంది. మరి.. అన్నం పెట్టే రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి ఎందుకు ఆలోచిస్తోంది? పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ. 35 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం. ఈ డిమాండ్ రాజకీయ లబ్ధి కోసం చేసింది కాదు. క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు ఎకరా పంట వేయడానికి రూ. 40 నుంచి రూ. 50 వేలు పెట్టుబడి అవుతుందని రైతులు చెప్పారు. అందుకే నష్టపరిహారం రూ. 35 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాం. 48 గంటల్లో కనీసం రూ. 10 వేలు ముందస్తు సాయం అందించాలని కోరాం. రూ. 10 వేలు ఇవ్వాలని అడగడం వెనక కూడా కారణం ఉంది. ప్రభుత్వం డిసెంబర్ 25 తర్వాత నష్టపరిహారం అందిస్తామని చెబుతోంది. ఇప్పటికే నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకొని చనిపోయారు. రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే ముందస్తుగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 10 వేలు అందించాలని కోరాం. హైదరాబాద్ నగరంలో ఇటీవల వరదలు వస్తే అక్కడ ప్రభుత్వం వెంటనే స్పందించి రూ. 650 కోట్లు విడుదల చేసి ప్రతి ఇంటికి రూ. 10 వేల సాయం అందించారు. వైసీపీ ప్రభుత్వం కూడా తక్షణ నష్టపరిహారంగా రూ. 10 వేలు అందించాలి. నష్టపరిహారం ఇచ్చే విషయంలో ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం. స్పందన రాని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాం. దేశంలోని అందరి రైతులకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే ఎన్డీయే ప్రభుత్వం కిసాన్ బిల్లు తీసుకొచ్చింది. బిల్లుపై అభ్యంతరాలు, తప్పొప్పులు ఉంటే చెప్పండి అని కేంద్ర పెద్దలు కూడా అడుగుతున్నారు. రైతులకు నష్టం జరిగే పని ఎవరూ చెయ్యరు. కేంద్ర ప్రభుత్వం అదే దృష్టితో చూస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను.

ఎన్నికల్లో రెండు పార్టీల సంయుక్త కమిటీ సూచనలు మేరకే అభ్యర్థి ఎంపికపై ముందుకు వెళ్తాం. దీనిపై ఇరుపార్టీల పెద్దలు కూర్చొని నిర్ణయం తీసుకుంటాం. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో కొత్త వ్యక్తి రాజకీయాల్లోకి రావాలనుకుంటే మనస్ఫూర్తిగా ఆహ్వానించాలి. ఇవాళ శ్రీ రజనీకాంత్ గారు రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. ఆయన రాజకీయాల్లో విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నాను. చొక్కా నలగకుండా రాజకీయాలు ఎవరూ చేయలేరు. ఇబ్బందులు ఉంటాయి, కేసులు పెడతారు అన్ని తట్టుకొని నిలబడాలి. గొడవలు పెట్టుకోవాలనే ఆలోచన జనసేనకు లేదు. కార్యకర్తలకు ఇబ్బందులు కలిగితే మాత్రం తప్పకుండా వారికి అండగా నిలబడుతుందని" తెలిపారు.

తుపాన్ వల్ల నష్టపోయిన ఏపీకి విరాళం ఇస్తున్నారా అని ఓ విలేకరి ప్రశ్నిస్తే అందుకు స్పందిస్తు "విరాళం ఎంతిస్తారు అనే ప్రశ్న ఒక్క పవన్ కళ్యాణ్ నే అడుగుతారు ఎందుకు... అందరిని అడగాలి. 151 మంది ఉన్నారు.. వాళ్ళనీ అడగండి. ప్రతి ఒక్క ప్రజాప్రతినిధులను ఈ ప్రశ్న అడగాలి. నా వంతు కృషి నేను చేసుకుంటూ వెళ్తాను. మనం అందరం ట్యాక్సులు కడతాం. ప్రభుత్వ ఖజానాకు వెళ్తుంది. ఆదుకోవడం అనేది ప్రభుత్వం ముందస్తు బాధ్యత. విరాళం అనేది స్పందించి ఇచ్చేది. విరాళం ఇస్తున్నామంటే గుర్తింపు కోసమో, ఓట్లు కోసమో కాదు. సైనికబోర్డు కు విరాళం ఇచ్చాను, కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చాను, హుదూద్ వచ్చినప్పుడు అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వానికి ఇచ్చాను. నేనొక్కడినే డబ్బున్నోడిని, సంపాదిస్తున్నోడిని కాదు. ఎవరిస్థాయిలో వారి విరాళం ఇవ్వొచ్చు. రూ.300 కోట్లు, రూ. 400 కోట్లు పెట్టి రాజ్యసభ సీట్లు కొనుక్కున్నోళ్లు ఇవ్వొచ్చు. ఎమ్మెల్యేగా గెలవడానికి రూ. 30 నుంచి రూ. 50 కోట్లు ఖర్చుపెట్టే పరిస్థితులు ఉన్నప్పుడు ఇలాంటి కష్టసమయంలో వ్యక్తిగతంగా ఎంత ఇస్తున్నారో అడగాలి. ప్రభుత్వం తరఫున ఇవ్వడం కాదు వ్యక్తిగతంగా ఎంతిస్తున్నారో అడగాలి" అన్నారు

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ.. "నివర్ తుపాను వల్ల రైతులు, కౌలు రైతులతోపాటు సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఆ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా మా నాయకులు టెలికాన్ఫరెన్స్ లో అధ్యక్షుల వారు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వారు ఎంత తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని వారు వినిపించినప్పుడు రైతుకు భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో వెంటనే ఐదు జిల్లాల పర్యటనకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. తక్షణం చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువద్దాం అన్న ఉద్దేశంతో ఈ పర్యటన ఏర్పాటు చేయడం జరిగింది. నిన్న కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రైతులతో ముఖాముఖి మాట్లాడినప్పుడు ప్రభుత్వం నుంచి ఏ విధమైన స్పందన లేదన్న విషయం మా దృష్టికి వచ్చింది. స్పందించాల్సిన ముఖ్యమంత్రి గారు శాసనసభలో పరస్పర ఆరోపణలకే సమయం సరిపెడుతున్నారు. చిత్తూరు జిల్లాలో కూడా సుమారు రెండున్నర

లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అయితే ఇక్కడ పరిస్థితులు వేరు. భారీగా మూగజీవాలు చనిపోయాయి. ఆ రైతాంగం గురించి కూడా పార్టీ నాయకులు ప్రస్తావించారు. అన్నింటి మీద అవగాహన తెచ్చుకుని ప్రభుత్వాన్ని కదిలించే విధంగా ప్రజల పక్షాన నిలబడాలన్న ఉద్దేశంతో రేపు చిత్తూరు జిల్లాలో, మరుసటి రోజు నెల్లూరు జిల్లాలో పర్యటన ఏర్పాటు చేయడం జరిగింద"ని అన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు డా.పి.హరిప్రసాద్, శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, శ్రీ రాందాస్ చౌదరి, శ్రీ కిరణ్ రాయల్ పాల్గొన్నారు

## పంటలు కోల్పోయిన రైతులను పరామర్శించే తీరిక మంత్రులకు లేదా?

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దగ్గర డబ్బులు బాగా ఉన్నాయి కనుకనే మూడు రాజధానులు కడుతున్నారని, అదే చేత్తో పంట నష్టపోయిన రైతులను కూడా ఆదుకోవాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులు లక్షల కోట్లు అడగటం లేదని, కష్టించి పండించిన పంటకు పరిహారం అడుగుతున్నారని అన్నారు. బుధవారం కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని నివర్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, నేలకొరిగిన పంటలను పరిశీలించారు.



కృష్ణా జిల్లాలో అవనిగడ్డ దగ్గర పర్యటన ముగించుకొని పెనుమూడి వంతెన మీదుగా గుంటూరు జిల్లాలోకి అడుగుపెట్టారు. గుంటూరు జిల్లా జనసేన నాయకులు, జనసైనికులు, రైతన్నలు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లాలోని రేపల్లె, భట్టిప్రోలు, చావలి, నందివెలుగుల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "అన్నం పెట్టిన రైతన్న కంట కన్నీరు రావడం రాష్ట్రానికి క్షేమం కాదు. ఈ ఏడాది మూడుసార్లు ప్రకృతి విపత్తులతో రైతులు పంటలు నష్టపోయారు. అప్పుల బాధ తాళలేక కడుపు మండి ఇవాళ కరోనాను సైతం లెక్క చేయకుండా రైతులు రోడ్డు మీదకు వస్తున్నారు.

వైసీపీ పాలనలో రైతులకు కనీస న్యాయం జరగడం లేదు. 151 సీట్లు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపిస్తే రైతులను పరామర్శించడానికి మంత్రులకు సమయం లేకుండా పోయింది. హైదరాబాద్ లో వరదలు వచ్చి ఇళ్లు మునిగితే బాధితులకు అక్కడి ప్రభుత్వం రూ. 10 వేలు చొప్పున నష్టపరిహారం అందించింది. ఇక్కడ ఎకరం పొలం మునిగితే ప్రభుత్వం అంతే ఇవ్వడం సరికాదు. నీట మునిగిన ఎకరా పంటకు రూ. 35 వేలు పరిహారం అందించాలి. తక్షణమే రూ. 10 వేలు రైతులకు అందించే ఏర్పాటు చేయాలి. అలాగే కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. పొలం యాజమానులతో సమానంగా వారికీ పరిహారం అందించాలి. తక్షణమే రూ. 10 వేలు రైతులకు అందించే ఏర్పాటు చేయాలి. అలాగే కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. పొలం యాజమానులతో సమానంగా వారికీ పరిహారం అందించాలి. ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందించాలి. రైతులకు పరిహారం పెంచకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం. వారికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అన్నారు.

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ప్రజాధనంతో నడిచే శాసనసభ ప్రజాసమస్యలపై కాకుండా అధికార, ప్రతిపక్షాలు తిట్టుకోవడానికి నడుపుతున్నారు. వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతులు రోడ్డునపడితే ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదు. పొలం యాజమానులతోపాటు కౌలు రైతులకు సమానంగా న్యాయం జరగకపోతే శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తాం. రైతులను ఏ విధంగా ఆదుకోవాలి అనే చర్చ కూడా లేదు" అన్నారు. రైతుల తరఫున గళం వినిపించేందుకు ఇంత మంది ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ బోనబోయిన శ్రీనివాసయాదవ్ పార్టీ కార్యదర్శి శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, పార్టీ నేతలు శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, శ్రీ కమతం సాంబశివరావు, శ్రీ గాదె వెంకటేశ్వర రావు, శ్రీమతి పాకనాటి రమాదేవి, శ్రీమతి పార్వతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బూతులు తిట్టుకోవడం కాదు...రైతులకు ఎలా న్యాయం చేయాలో చూడండి

రాష్ట్రంలో కౌలు రైతుల గోడు దయనీయంగా మారిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు అన్నారు. నివర్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో సొంత భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు కూడా సమంగా న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ ఖజానాలో బాగా డబ్బు ఉందని రాష్ట్ర మంత్రులు చెబుతున్నారు... కాబట్టి నష్టపోయిన పంటలకు ఎకరాకి రూ. 25 వేల పరిహారం అందచేయాలన్నారు. కృష్ణా జిల్లాలోని తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటనలు చేపట్టారు. ఈ పర్యటనలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు. కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, చల్లపల్లి, పెదప్రోలు ప్రాంతాల్లో నీటి పాలయిన పంటలను పరిశీలించారు. రైతుల బాధలు స్వయంగా విన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ.. "నివర్ తుపాను కారణంగా 5 జిల్లాల పరిధిలో 17 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఎక్కువగా వరి పంట దెబ్బతింది. మరికొద్ది రోజుల్లో చేతికి వస్తుందన్న సమయంలో చేజారిపోయింది. ఎకరాకి రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు రైతులు నష్టపోయారు. ఈ సీజన్ లో మూడుసార్లు అన్నదాతలు పంటను కోల్పోయారు. రైతుల బాధల గురించి మాట్లాడే నాయకులే కరువయ్యారని మాజీ ఎం.పి. శ్రీ కేపీ రెడ్డయ్య గారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత మంది రైతుల కన్నీరు రాష్ట్రానికీ, దేశానికీ మంచిది కాదు. నేను కూడా రైతునే. అందుకే రైతులకు అండగా ఉండాలని మీ ముందుకు వచ్చాను. పుట్టిన రోజులు, పండుగ రోజులు చేసుకోవడానికి రాలేదు. వైసీపీ ప్రజా ప్రతినిధులు రైతుల మధ్యకు వచ్చి అండగా నిలబడండి. అసెంబ్లీలో కూర్చుని బూతులు తిట్టుకోవడం కాదు. రైతులకు ఎలా న్యాయం చేయాలో ఆలోచన చేయాలి. రైతుల పక్షాన జనసేన పార్టీ పోరాడుతుంది. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి జనసేన నాయకులు అండగా ఉంటారు.



కష్టాల్లో ఉన్న మీ కన్నీరు తుడచి, మీలో భరోసా నింపాలని నేను వచ్చాను. అధికారం కోసం అర్రులు చాచడం కాదు. సమస్యల పరిష్కారం కోసం జనసేన పని చేస్తుంది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి కౌలు రైతులకు ఎలా న్యాయం చేయాలో పరిశీలిస్తుంది. ఒక నివేదిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందచేస్తాం. రైతులకు న్యాయం జరిగేలా విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్తాం. తుపాను రైతులను నట్టేట ముంచింది" అని అన్నారు.

ఉదయం 10 గంటల ప్రాంతంలో కృష్ణా జిల్లా పర్యటన నిమిత్తం కంకిపాడు చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ఉయ్యూరు బైపాస్ రోడ్డు వద్ద తడిసిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. అక్కడి నుంచి పామర్రు నియోజకవర్గం ఒంద్రిపూడి సమీపానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అనంతరం అయ్యంకి సమీపంలో పొలాల మధ్యకు వెళ్లి రైతుల వద్ద నుంచి నివర్ తుపాను కారణంగా జరిగిన నష్టం వివరాలు తెలుసుకున్నారు. అయ్యంకి దాటిన తర్వాత వైసీపీ శాసనసభ్యుడు శ్రీ కొలుసు పార్ధసారధి తండ్రి, మాజీ ఎంపి శ్రీ కేపీ రెడ్డియ్య యాదవ్ గారు శ్రీ పవన్ కల్యాణ్ గారిని కలిసి పంట నష్టం, ప్రభుత్వాలు స్పందించే తీరును వివరించారు.

కూచిపూడి, మొవ్వ, కొడాలి మీదుగా పార్టీ శ్రేణులు ప్రజల ఘనస్వాగతం మధ్య చల్లపల్లి చేరుకున్నారు. చల్లపల్లి మండలం పాగోలు రోడ్డు వద్ద ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు శ్రీ గద్వాల కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, వారికి జనసేన పార్టీ తరఫున రూ. లక్ష ఆర్ధిక సాయం అందచేశారు. అక్కడి నుంచి మోపిదేవి మండలం పెదప్రోలు చేరుకుని రైతుల వద్ద పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జనసేన నేతలు శ్రీ పోతిన మహేష్, శ్రీ అక్కల రామ్మోహన్, శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు, శ్రీ బండి రామకృష్ణ, శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ మండలి రాజేష్, శ్రీ బూరగడ్డ శ్రీకాంత్, శ్రీ తాడిశెట్టి నరేష్, శ్రీ చలపతి, శ్రీ పులిపాక ప్రకాష్, శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, శ్రీ బి.వి.రావు, శ్రీమతి రావి సౌజన్య, శ్రీ ఆకుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తాం

కౌలు రైతులను ఆదుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయం ఉద్యోగుల సహాయంతో కౌలు రైతులను గుర్తించి, వారికి మిగిలిన రైతులతో పాటు పరిహారం అందచేయాలని సూచించారు. ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. నివర్ తుపాను ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా కృష్ణా జిల్లా మోపిదేవిలో మీడియా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ.. "తుపాను ప్రభావిత జిల్లాల నాయకులతో నాలుగు రోజుల క్రితం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించాం. రైతుల బాధలు తెలుసుకున్న వెంటనే క్షేత్ర స్థాయిలో పర్యటించి వారికి అండగా నిలబడాలని నిర్ణయించాం. అందువల్లే కరోనా నిబంధనలు ఉన్నా ఈ రోజు పర్యటన చేపట్టాం. కంకిపాడు నుంచి ఉయ్యూరు, పామర్రు, చల్లపల్లి మీదుగా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని మోపిదేవి మండలాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించడం జరిగింది. కరోనా సమయంలో కూడా రైతులు ప్రాణాలను పణంగా పెట్టి పండిస్తే.. తుపాన్ దెబ్బకి ప్రభుత్వ లెక్కల ప్రకారం 17 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇలాంటి సమయంలో వారి బాధలు కచ్చితంగా బయటికి తెలియాలి. కంకిపాడులో వెయ్యి ఎకరాల ఆయకట్టులో 1600 మంది రైతులు ఉంటే అందులో వెయ్యి మంది కౌలు రైతులే ఉన్నారు. ఇలా పంటకు నష్టం వాటిల్లడం ఏడాదిలో ఇది మూడోసారి. కృష్ణా జిల్లా వ్యాప్తంగా మొత్తం రెండున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, అందులో అత్యధిక శాతం అవనిగడ్డ నియోజకవర్గంలోనే ఉంది. నష్టపోయిన రైతుల్లో 60 శాతం కౌలు రైతులే ఉన్నారు.

ప్రభుత్వం, పాలకులు పట్టించుకోని పక్షంలో.... భవన నిర్మాణ కార్మికుల కోసం బలంగా నిలబడినట్టే రైతుల కోసం ఏ స్థాయి పోరాటం చేయడానికైనా జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుంది. అవనిగడ్డ నియోజకవర్గంలో సంగమేశ్వరం వద్ద ఉన్న లాకులకు ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులు చేయించాలి. ఆ లాకుల సమస్యే నన్ను కదిలించింది. లాకులు సరిగా లేకపోవడం వల్లే నష్ట తీవ్రత పెరిగింది. నీటి పారుదల ప్రాజెక్టులకు ఉన్న చిన్నపాటి రిపేర్లు వెంటనే పూర్తి చేయాలి.

## వైసీపీ పార్టీ ఆగడాలకి భయపడే ప్రసక్తే లేదన్న చంద్రగిరి నియోజకవర్గం జనసేన నాయకులు కంచన శ్రీకాంత్



చిత్తూరు ( జనస్వరం ) : నివర్ తుఫాన్ వల్ల రైతుల సమస్యలు తెలుసుకొనుటకు చిత్తూర్ జిల్లాలో రెండురోజుల పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలంలోని పొయ్య గ్రామంలోని రైతుల సమస్యలు తెలుసుకునేందుకు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు విచ్చేసినా సందర్భంగా కొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోకి రానివ్వకుండా వాహనాలను అడ్డుపెట్టి దౌర్జన్యంకు దిగి జనసేన కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని కంచన శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కంచన శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఒక పక్క నివర్ తుఫాన్ కారణంగా నష్టపోయి ఆత్మహత్యలు అనేకం జరుగుతున్నాయన్నారు. దీనిని చూసి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు రైతులకు అండగా పర్యటన పెట్టుకుంటే ఇటువంటివి అడ్డుపెట్టి దాడులకు దిగడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. వీలైతే మీరు నష్టంపోయిన రైతులకు పరిహారం చెల్లించండి. రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. మీ ఆగడాలకు జనసేన నాయకులు కానీ, కార్యకర్తలు కానీ భయపడే ప్రసక్తేలేదు. ఇంకనైనా సరే మా నాయకుని సూచన మేరకు దెబ్బదిన్న వరిపంట ఎకరానికి 30,000 నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ తరపున కంచన శ్రీకాంత్ డిమాండ్ చేసారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి, పరామర్శించిన జనసేన వీర మహిళ రమ్యజ్యోతి పిళ్ళా



తూర్పుగోదావరి ( జనస్వరం ) : పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులో నివసించే ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి జరగడం దారుణం అని జనసేన వీర మహిళ రమ్యజ్యోతి పిళ్ళా గారు అన్నారు. ఆమె మాట్లాడుతూ దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. నిందితులు ఎలాంటి వారైనా సరే కఠినంగా శిక్షించి బాధితులకు తగిన న్యాయం చేకూరాలని కోరారు. లేకుంటే వారి పక్షాన బలంగా పోరాడటానికి సిద్ధమని, బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తగిన సహాయం అందించారు. అన్యాయంపై రాజీలేని పోరాటం చేయడం జనసేన సిద్ధాంతం అని భరోసాను అందించారు. జనసేన కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళ రమ్యజ్యోతి పిళ్ళా, జనసైనికులు చేదులూరి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన నాగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేసిన జనసేన నాయకులు



ఖమ్మం ( జనస్వరం ) : ఖమ్మం జిల్లా ఏన్కూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన దుగ్గిరాల నాగయ్య కుటుంబానికి ఏన్కూర్ చెందిన జనసేన నాయకులు డా. కొలిశెట్టి నరేష్ గారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే కర్మల కార్యక్రమానికి బియ్యం, నిత్యావసర సరుకులు సహాయం చేస్తామని అన్నారు. ఈ కుటుంబానికి నాతో పాటు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలిపారు. జనసేన నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే దుగ్గిరాల నాగయ్య కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. అలాగే గ్రామస్తులు కూడా జనసేన నాయకులు చేసిన సహాయానికి అభినందించారు.

## చిరు వ్యాపారులకు అండగా గొడుగులు అందించిన విశాఖ పశ్చిమ నియోజకవర్గ యువ నాయకుడు ధర్మేంద్ర



విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన జెండా ఎల్లప్పుడూ అందరికీ తోడు నీడగా ఉంటుంది అని విశాఖ పశ్చిమ నియోజకవర్గ యువ నాయకుడు ధర్మేంద్ర తెలియజేస్తూ, తన పుట్టిన రోజు సందర్భంగా 58, 60, 61 & 62 వార్డులోగల రోడ్డు మీద కాయగూరల దుకాణం వాళ్ళకి మరియు చెప్పులు కుట్టుకొనే చిరు వ్యాపారులకు జనసేన గొడుగులు ఇవ్వడం జరిగింది. ధర్మేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని, ప్రజలకు జనసేన సిద్ధాంతాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళేందుకు కష్టపడుతున్నామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన 58వ వార్డు అభ్యర్థి అంగ ప్రశాంతి గారు, మొజ్జాడ చంద్ర మౌళి గారు, ములకపల్లి ప్రకాష్ గారు, నొల్ల రామచంద్ర కళ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి : జనసేన వీరమహిళ కొలసాని లక్ష్మీ డిమాండ్



ప్రకాశం ( జనస్వరం ) : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే చమురు మార్కెటింగ్ సంస్థలు ఉపసంహరించుకోవాలని ప్రకాశంజిల్లా పర్చూరు నియోజకవర్గ జనసేనపార్టీ వీరమహిళ కొలసాని లక్ష్మీ శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చమురు మార్కెటింగ్ సంస్థలు రాయితీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. అసలే కరో నా విపత్కాలంలో పనులు లేక కుటుంబ పోషణ కష్టతరంగా మారిన సామాన్య ప్రజలపై వంటగ్యాస్ కంపెనీలు కనికరంలేకుండా వినియోగదారులైన సామాన్యులపై భారం మోపడం భావ్యమా?? అని ఆమె ప్రశ్నించారు. ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంచుతున్నట్లు ప్రకటించాయని తెలిపారు. పర్చూరు నియోజక వర్గంలో ఇదివరకు ఒక్కో సిలిండర్ ధర 639 రూపాయలు ఉండగా...పె రిగిన ధరలు మూలంగా 689 రూపాయలు అయ్యిందన్నారు. దీంతో పాటు రవాణా ఖర్చులు అదనంగా వసూలు చేస్తారని ఆమె వాపోయారు. పెరిగిన ధరలు తక్షణమే అమలులోకి వస్తాయని గ్యాస్ కంపెనీలు వెల్లడించాయన్నారు. చమురు మార్కెటింగ్ సంస్థలు తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో సామాన్య వినియోగదారులపై మరింత భారం పడనుందని కొలసాని లక్ష్మీ ఆవేదన వ్యక్తంచేశారు.. ఈ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో సామాన్య మహిళలందరూ సంఘటితమై ధరలు తగ్గించే వరకు ఉద్యమించి పోరాటం జనసేన పార్టీ తరఫున చేస్తామని కొలసాని లక్ష్మీ హెచ్చరించారు. జనసేన మ్యానిఫెస్టోలో ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ అందజేస్తామని ప్రకటన చేసినట్లు ఆమె గుర్తు చేశారు. ప్రజల సమస్యల కోసం ఎందాకైనా పోరాడటం అన్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl